

## నవంబర్‌లోగా శ్యామకుంట వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...

కరీంనగర్ వార్త

ఆదివారం 30, సెప్టెంబర్ 2022 8 పేజీలు

# క్రీడలపై నిర్లక్ష్యపు నీడ




క్రీడా ప్రాంగణంలో వడ్లు ఆరబోసిన దృశ్యం

వివరాలు 2 లో..

**కోనరావుపేట, ప్రభాతవార్త :** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నట్లుగా, పల్లెల నుంచే దేశానికి పేరుతెచ్చే క్రీడాకారులు తయారవుతారనే నమ్మకంతో ఊరుకో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రతి పల్లె నుంచి అన్ని క్రీడల్లో ప్రతిభావంతులైనా క్రీడా కారులను తయారు చేసేందుకు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. యుద్ధప్రతిపాదికన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించేందుకు మైదానాలను ఏర్పాటు చేయాలనే ఉద్ధేశ్యంతో పనులను వేగవంతం చేసింది. కానీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యానికి గండిపడింది.

క్రీడలు లేవు, క్రీడాకారులు లేరు

అసంపూర్తి పనులతో అందుబాటులోకి రాని వైనం

అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం




## ఏళ్ల తరబడి ఒకే శాఖలో.. తిష్ట!

2 లో..

**సింగరేణి సంస్థ రామగుండం డివిజన్‌లోని ఆర్జీ3 ఏరియాలో ఏళ్ల తరబడిగా ఒకే శాఖలో పని చేస్తున్న అధికారులు బదిలీ కాకుండా తిష్ట వేసి కొనసాగుతున్నారు. దీంతో సంబంధిత శాఖలో పలు వ్యవహారాల్లో వారి ఇష్టానుసారంగా నిర్ణయాలు కొనసాగుతున్నాయని పలువురు కార్మిక సంఘాల్లోని నాయకుల, కార్మికుల్లోంచి గుసగుసలు గుప్పుమంటున్నాయి.**

రామగిరి, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఏళ్ళుగా పని చేస్తున్న పలువురి అధికారులను గత నాలుగు నెలల వ్యవధి కాలంలో విడతల వారిగా కొత్తగూడెం కార్పొరేట్ నుంచి డైరెక్టర్లు బదిలీ చేశారు. అయితే ఆర్జీ3 ఏరియాలో ఇంకా వివిధ శాఖల్లో ఏళ్లుగా పలువురు అధికారులు ఉన్నప్పటికీ అవి ముఖ్యమైన శాఖలు కాకపోవడంతో కార్మికులెవ్వరికీ ఆ ఆ విభాగాల్లో అంత పెద్ద పనులు పడటం లేదు. ఈ క్రమంలో ఆ విభాగాలను అంత పెద్దగా కార్మికులు పట్టించుకోవడం లేదు.

ఆర్జీ3 ఏరియాలో ఏళ్ల తరబడిగా ఒకే శాఖలో పని చేస్తున్న అధికారులు

పరిశీలించి బదిలీలు చేస్తాం : డైరెక్టర్ బలరాం నాయక్

## అవసరానికి మించి.. అద్దె వాహనాలు




2వ పేజీలో...

### ప్రతి నెలా వేల రూపాయలు వృథా

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో సహకార విద్యుత్ సరఫరా సంస్థ 1970లో నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఏర్పడ్డ సంస్థ. ప్రజల కరెంటు అవసరాలు తీర్చడంలో సఫలీకృతమైంది. కానీ సంస్థలో అవసరానికి మించి ఖర్చులు చేస్తున్నారన్న అపవాదు సంస్థ మూటగట్టుకుంది. అవసరానికి మించి ప్రైవేట్ అద్దె వాహనాలు సంస్థకు కాంట్రాక్టు పద్ధతిన తీసుకుంటున్నారు. ప్రతినెలా 2500 కిలో మీటర్ల చొప్పున తిరగాల్సి ఉంటుంది. సెస్ పరిధిలో విజిలెన్స్ అధికారులు దొంగ కరెంటు ఎక్కడ వాడుతున్నారో ఆ ప్రాంతానికి ప్రతిరోజు తిరగాల్సి ఉంటుంది. కానీ ప్రతినెలా 1000 కిలోమీటర్లు

## 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపర్చాలి

ప్రాథమిక స్థాయి విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు

జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ జి.రవి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి డిపిఎంయు(డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్) తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ



2వ పేజీలో...

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరు పటిష్టంగా అమలుపరుస్తూ విధ్యార్థుల యొక్క కనీస అభ్యసన సామార్థ్యాలను మెరుగుపరిచే విధంగా

# క్రీడలపై నిర్లక్ష్యపు నీడ

(మొదటి పేజీ తరువాయి..)

క్రీడా మైదానాలు లేక క్రీడల నిర్వహణ, క్రీడాకారులు లేకుండా పోయింది. దీంతో గ్రామాలో ఉన్న క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగా మిగిలాయి.జిల్లా వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలు పరిస్థితి ఈ విధంగానే ఉన్నాయి. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలు ఉండగా, ప్రతి గ్రామానికి క్రీడాప్రాంగణంకు నిధులు మంజూరు చేసింది. మైదానం బట్టి క్రీడ ప్రాంగణాలకు రూ.3 లక్షల నుంచి 6 లక్షల వరకు నిధులను కేటాయించింది. దీంతో హడావిడిగా ప్రారంభించిన క్రీడాప్రాంగణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మండలంలో దాదాపుగా 20 వరకు పూర్తి అయినట్లు అధికారులు చెబుతున్నప్పటికి, క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడంలేదు. కొన్ని మైదానాల్లో మాత్రం వరి ధాన్యం కుప్పులు పోవడం, కొన్ని గ్రామాల్లో అయితే పనుల నిర్మాణం చేపట్టకపోవడం పై అధికారులకు ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది. పనులు పూర్తి చేసుకోని క్రీడలకు నిర్వహించేందుకు అందుబాటులోకి వస్తే, ఎంతో మంది క్రీడాకారులు తయారు అవుతారు. కానీ అలాంటి చర్యలు తీసుకునేందుకు పాలకులు, అధికారులు ముందుకు రావడం లేదు. వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, వ్యాయామం చేసుకునేందుకు బార్‌లు సైతం క్రీడాప్రాంగణాలు ఉపయోగపడుతాయి. పూర్తి అయిన వాటిలో ఇప్పటి వరకు ఎలాంటి క్రీడలు నిర్వహించకపోవడం,క్రీడాకారులను తయారు చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు నిర్మాణాలు నిర్మించేందుకు ఈజీఎస్ నిధులు కావడంతో త్వరగతిన చేసిన పనులకు నిధులు రావనే బెంగతో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ఇప్పటికి చేసిన పనులు బిల్లుల రాకపోవడంతో అప్పుల పాలైయ్యామని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. అందుకే మిగితా క్రీడాప్రాంగణాలు చేసేందుకు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడంలేదు.ఇప్పటికైనా చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి, అసంపూర్తిగా మిగిలిన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించి, క్రీడాకారులు తయారు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.

# నవంబర్‌లోగా శ్యామకుంట వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పూర్తి చేయాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**

వచ్చే నవంబర్‌లోగా వేములవాడ పట్టణం శ్యామకుంట వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌ను పూర్తిచేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం వేములవాడ పట్టణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి పరిశీలించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి భగవంతరావునగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఇంకా మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలో ఎంపిక చేసిన 15 స్కూల్‌లలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనుల స్టేటస్ రిపోర్ట్‌ను అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జీ+1 విధానంలో నిర్మాణంలో ఉన్న శ్యామకుంట వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌ను కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ పనులు 80 శాతం మేర పూర్తయినందున మిగతా పనులను ఎలివేషన్‌తో సహా నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. చెక్కపల్లి జంక్షన్ నుంచి కోరుట్ల జంక్షన్ వరకు 4 వరుసల రోడ్డుకు, వట్టెంల రోడ్డుకు టెండర్లు పిలవాలని ఆర్అండ్‌బి ఇంజనీర్లకు సూచించారు. తదనంతరం కలెక్టర్ వేములవాడ పట్టణంలోని మూలవాగును సందర్శించి, అభివృద్ధి, సుందరీకరణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు.

# ఏళ్ల తరబడి ఒకే శాఖలో..తిష్ట!

(మొదటి పేజీ తరువాయి..)

కానీ ఈ ఆర్జీ3 ఏరియాలోనే కాదు, సింగరేణి వ్యాప్తంగా అత్యంత ముఖ్యమైన శాఖలు ఐఈడి, పర్సనల్ విభాగాలు అయితే ఈ శాఖలో పని చేస్తున్న ఐఈడి డిజియం సూమారుగా గత 2017నుంచి కొనసాగుతున్నారని, అదే విధంగా పర్సనల్ విభాగంలో డిజియం సూమరుగా గత 2015నుంచి కొనసాగుతున్నారని విశ్వసనీయ సమాచారం. వీరు ఏళ్లుగా ఒకే విభాగంలో ముఖ్యమైనా శాఖల్లో కొనసాగుతున్న క్రమంలో కార్పొరేట్ స్థాయిలో ఏర్పడ్డా అధికారుల పరిచయాలు, స్థానికంగా కొందరు నాయకుల అండతో పాటు వివిధ రాజకీయా నాయకుల అండతో వారివారి పలుకుబడులు ఉపయోగించి ఏళ్లుగా ఒకే కుర్చీ ఒకే విభాగంలో కొనసాగుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో సంబంధిత విభాగంలోని నిర్లక్ష్యం తావిస్తోందని కార్మికుల్లోంచి, నాయకుల్లోంచి వినికిడిలు వినిపిస్తున్నాయి, అంతే కాకుండా ఇలా కొనసాగించడం వల్ల కార్మిక సంక్షేమం అమలు చేయు క్రమంలో అనేక అక్రమాలకు తావుంటుందని పలువురు కార్మిక సంఘాల్లోని నాయకుల, కార్మికుల్లోంచి గుసగుసలు గుపుమంటున్నాయి. మరీ కొత్తగూడెంలోని అధికారులు స్పందించి ఏళ్లలుగా ఉన్న అధికారుల బదిలీలు చేపడుతారో వేచి చూడాలి.!

### లాంగ్‌స్టాడింగ్ అధికారులను పరిశీలించి బదిలీలు చేస్తాం...డైరెక్టర్ బలరాం నాయక్



దీనిపై సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్‌ను సంప్రదిచంగా సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో కొన్ని ఏళ్లుగా ఐఈడి, పర్సనల్ విభాగాల్లో, అదే వివిధ విభాగాల్లో కొనసాగుతున్న లాంగ్‌స్టాడింగ్ అధికారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అదే విధంగా లాంగ్‌స్టాండిగ్‌గా ఒకే విభాగంలో ఉన్న అధికారులను గుర్తించి వేంటనే పరిశీలించి బదిలీలు చేస్తామని సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ పేర్కొన్నారు.

# 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపర్చాలి

(మొదటి పేజీ తరువాయి..)

సూచించబడిన కార్యాచరణ ప్రణాళికలను అనుసరిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లాను ముందుంచాలని కోరారు.అలాగే ఉపాధ్యాయులందరు తమకు నిర్దేశించబడిన విధులను తప్పకుండా సక్రమంగా పాటించాలని ఆదేశించారు.ప్రాథమిక స్థాయి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు కాబట్టి విద్యార్థులందరు ప్రాథమిక స్థాయిలో వారి తరగతులకు నిర్దేశించిన కనీస అభ్యసన సామార్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులందరు తగిన కృషి చేస్తూ,కాలానుగుణంగా అవసరమైన సాంకేతికతను మెరుగు పర్చుకుంటూ ఉపాధ్యాయులు తమ తరగతి గదులలో ఉపయోగించాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి వివిధ శాఖల ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సూచించబడిన ప్రణాళికలను పకడ్బందీగా పాటించాలని సూచించారు.ప్రతి విద్యార్థి యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేసేందుకు వీలుగా ప్రతినెల మూడవ శనివారం రోజున పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కుల రాజేశ్,పి.దేవేంధర్‌రెడ్డి,ఎన్ అనుపమ,మండల విద్యాధికారులు,మండల తఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు,విషయ నిపుణులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికల ప్రచారంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో 9,10 వార్డుల్లో భారీ ర్యాలీ నిర్వహించగా మహిళలు,యువత భారీ ఎత్తున తరలిరాగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించిన టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంతకుముందు ర్యాలీలో సరదాగా నృత్యాలు చేస్తూ,మహిళలతో కలిసి కోలాటం ఆడిన వార్డు ఇంచార్జి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ మల్లేష్‌గౌడ్,కౌన్సిలర్‌లు అరుణ్,బాలకృష్ణ,ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వార్డు అధ్యక్షులు శ్రీనివాస్,సిపిఎం ఇంచార్జి దేవరాజు,టిఆర్ఎస్‌వి అధ్యక్షుడు మలిగే బాలకృష్ణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు శైలేంధర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఎంపి బండి సంజయ్,వివేక్ వెంకటస్వామి,బుడిగె శోభలను మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డిలతో పాటు,జగిత్యాల బిజెపి బూత్ అధ్యక్షులు కోటగిరి వినయ్‌కుమార్,బండపల్లి రాజశేఖర్,ఎనగందుల కిరణ్‌కుమార్,జగిత్యాల బిజెపి,బిజెవైయం నాయకులు,నియోజకవర్గ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# అవసరానికి మించి అద్దె వాహనాలు

(మొదటి పేజీ తరువాయి..)

కూడా తిరగడం లేదు. అధికారులను బస్టాండ్ నుంచి ఆఫీసుకు వదిలేసి పక్కన పెట్టేయడం తప్ప ఆ వాహనాన్ని వినియోగించిన సందర్భాలు తక్కువ. అయినా దానికి అద్దె చెలిస్తున్నారు. విజిలెన్స్ సెక్షన్‌లో రన్నింగ్ కండిషన్లో ఉన్న వాహనం జీప్ పక్కన పెట్టేశారు. చిన్న మరమ్మతులు చేస్తే నడిచే వాహనాన్ని వినియోగించడం లేదు. ప్రైవేటు వాహనం అద్దెకు తీసుకొని సుమారు ప్రతినెల రూ.40 వేలు చెల్లిస్తున్నారు. ప్రైవేటు వాహనం బిల్లు సంతకం కోసం యండి వద్దకెళ్తే ఎప్పుడు వాహనం సంస్థకు పెట్టావు. ఎవరు పెట్టారు నాకు తెలియదు అన్నట్లు సమాచారం. విజిలెన్స్ సెక్షన్‌లో పనిచేసే డ్రైవర్‌ను సెస్‌యండీకి అటాచ్ చేశారు. యండి వద్ద ఇప్పుడు ఇద్దరు డ్రైవర్లు పనిచేస్తున్నారు. సెస్ యండి జిల్లా నిజామాబాద్ నుంచి కామారెడ్డికి వస్తారు. అక్కడి వరకు సెస్ వాహనం డ్రైవర్ తీసుకెళ్లి యండిని తీసుకువస్తారని సమాచారం. ఇంకో డ్రైవర్ లోకల్‌లో పనిచేస్తారు. డిపి సెక్షన్‌లో పనిచేసే డ్రైవర్‌ను ఈ విధంగా వాడుకుంటున్నారురు. బయట అల్మార్లు వృధాగా పడి ఉన్న బీరువాలు కూడా మండలాల వారీగా పనిచేసే అధికారులకు ఇస్తే ఉపయోగంలోకి వస్తాయి. పనిచేసే వస్తువు బయట పారేస్తున్నారు. కొత్తగా వస్తువులు కొని బిల్లులు అధికంగా పెట్టుకొని జేబులు నింపుకున్నట్లు బయట కరెంటు వినియోగదారులు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వృధా ఖర్చును తగ్గించిన ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించాలని ప్రజలు అంటున్నారు.

# ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే" కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఆర్డీవో మాధురి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సమాజంలోని ప్రతి వ్యక్తికి కష్టాలుంటాయని,ఇక్కడ ఎవరి జీవితమూ పూలపాన్పు కాదనీ విద్యార్థులు తమ తమ జీవితాల నుండే ప్రేరణ పొందాలని,ఎవరో ఇచ్చిన ప్రేరణ కంటే ఇది చాలా బలంగా పని చేస్తుందని తద్వారా విజయం సాధించవచ్చని జగిత్యాల ఆర్డీవో మాధురి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన స్పోర్ట్స్,కల్చరల్‌డేకి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థులలో స్ఫూర్తి నింపే విధంగా ప్రసంగించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యులు,కళాశాల స్థల విరాళదాత కాసుగంటి నారాయణరావు మనువడు కాసుగంటి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యావసతుల కల్పన కోసం తమ పూర్వికులు 32 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారిన,దానిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైననే ఉందని అన్నారు.అనంతరం కళాశాల టాపర్స్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున కాసుగంటి ట్రస్టు వారిచే బహుమతి ప్రదానం చేశారు.బహుమతులను అందుకున్న వారిలో బిఎ నుండి కె.సందీప్,సైన్సు నుండి ఎం.ఆకాంక్ష,బికామ్ నుండి రాంసాయి అందుకున్నారు.వీరితో పాటు కళాశాలకు చెందిన విజయ్ చిత్రలేఖనంలో,మాదం మల్లేషంలకు రూ.10 వేల చొప్పున బహుమతి అందజేశారు.అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థిని,విద్యార్థులకు పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.అరిగెల అశోక్ మాట్లాడుతూ కళాశాలను భూవిరాళంగా అందజేయడమే కాకుండా ప్రతిభ వంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయడం ద్వారా తమ దాతృత్వాన్ని కొనసాగిస్తున్నందుకు కాసుగంటి కుటుంబానికి కళాశాల పక్షాన,విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులుఏ సిరిసిల్ల శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ టి.కరుణాకర్,అద్యాపకులు ఎలిజబేత్‌రాణి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి.

# ఎర్ర చందనం చెట్టు నరికివేత



సిరిసిల్ల, ప్రభాతవార్త :

హరితహారంలో భాగంగా ప్రభుత్వం సిరిసిల్ల పట్టణంలో చెట్లు నాటిస్తోంది. గుర్తుతెలియని వ్యక్తులు గుట్టుగా చెట్లను కొట్టివేస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ పక్కన హనుమాన్ టెంపుల్ ఆనుకొని ఉన్న మోరి రోడ్డుకు ఇరువైపులా మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి గతంలో హరితహారంలో భాగంగా చెట్లు నాటారు. అందులో మున్సిపల్ అధికారులు తెప్పించిన చెట్లలో ఒకటి ఎర్ర చందనం చెట్టు సిబ్బందికి తెలియకుండానే నాటారు. అది పెరుగుతూ పెద్దయింది. పక్కనే ఉన్న ఇంటి యజమాని దానిని గుర్తించి. గత వారం రోజుల క్రితం విద్యుత్తు సహకార సంస్థ సిబ్బంది కరెంటు వైర్లకు చెట్లు తగలడంతో కొమ్మలు నరికేశారు. మున్సిపల్ సిబ్బందికి కానీ సిరిసిల్ల అటవీశాఖ అధికారులకు తెలియకుండానే ఎర్రం చందనం చెట్టును ఎవరో నరికివేశారు. మొదలు మళ్లీ పెరగకుండా కవర్ కాల్చి దానిపై వేశారు. అటవీశాఖ అధికారులు మున్సిపల్ అధికారులు చెట్టు నరికివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎర్రచందనం చెట్టును అధికారులు స్వాధీనం చేసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



# మునుగోడు ఓటమి భయంతోనే బిజేపిపై నిందలు

రామడుగు ప్రభాతవార్త:

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతోనే బిజెపిపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిందలు మోపుతున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలుతో తమ పార్టీకి నయా పైసా ఉపయోగం లేదని, ప్రస్తుత పరిస్థితిలో తామేమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది లేదని అలాగని ప్రభుత్వం కూలిపోయేది లేదని వివరించారు. ఇతర ప్రాంతాల నుంచితీసుకువచ్చిన స్వామీజీలను అడ్డం పెట్టుకుని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తమ పార్టీపై బురద జల్లేప్రయత్నం చేయడం దొంగే దొంగా అన్నట్లుగా ఉందని వారు విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం మొత్తం ముఖ్యమంత్రి కెసిఆర్ డైరెక్షన్‌లోనే నడుస్తుందని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దహనం చేయడం హేయనియమైన చర్యగా అభివర్ణించారు. ఈసమావేశంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కర్ణాకర్‌రెడ్డి, దళిత మోర్చా మండల అద్యక్షులు సంటి జితేందర్, నాయకులు రమేష్, శ్రీకాంత్, రామ్‌లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ అంతిమ యాత్రలో పాల్గొన్న లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు రామడుగు లింగయ్య అంతిమ యాత్రలో జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ శనివారం హఠాన్మరణం చెందటంతో హుటహుటిన మునుగోడు ఎన్నికల ప్రచారం నుండి వచ్చి పార్థీవ దేహనికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంభానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. స్థానిక నాయకులు దప్పు పోచయ్య, నర్సయ్య, దండవేని రాజమల్లు ఉన్నారు.

# దేశాయిపేటలో బాలల పరిరక్షణ సమితి ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని దేశాయిపేట గ్రామంలో బాలల పరిరక్షణ సమి తిని ఏర్పాటు చేశారు. ఐసిడిఎస్ అధికారి కవిత బాలల పరిరక్షణ పై పలువురు గ్రామ స్తులకు గ్రామ పంచాయితి అవరణలో అవగాహన కల్పించారు. బాలలను పరిరక్షించే బాద్యత మనందరి పైన ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాలల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంట రవి, గ్రామ స్తులు సుద్దాల శ్రీనివాస్, దుబ్బాకమల్లేశం, తొట్ల నర్సయ్య, లక్ష్మి, సుద్దాల రేణుక, బాగ్యలక్ష్మి, అంగన్‌వాడి ఉపాధ్యాయిని క్రిష్ణవేని తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ ఆదేశానుసారం శనివారం మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం రాజ్యానాయక్ తండలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, నాయకులు తడగొండ రాజు, చాట్ల విజయభాస్కర్, గోగురి సతీష్ రెడ్డి, సింగసాని స్వామి, పటేల్ సత్యనారయణ రెడ్డి, పురుషోత్తం, అనీల్‌గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు

## - రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త



కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్డు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో రోడ్డు మరమ్మత్తు లకు నిధులు మంజూరు చేయాలని శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రతిపాదనలు పంపారు. చొప్పదండి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొలిమికుంట గ్రామంలో గుంతలు పడ్డ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ నుండి చొప్పదండి వచ్చే రోడ్డు గుంతలు పడి ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈరోడ్డు హైవే రోడ్డు కావడంతో రద్దీ ఎక్కువగా ఉండి, ప్రజలు కరీంనగర్‌కు వెళ్తారని అన్నారు. రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు కు ప్రతిపాదనలు పంపామని త్వరలో మరమ్మత్తుల పనులు చేస్తామని హమీ ఇచ్చారు.

# నేరాలు-దారుణాలు

## మృతిని కుటుంబానికి తక్షణ సహాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన వీఅర్ఎ గంగ పోశాలు అనారోగ్యంతో మృతి చెందాడు.కాగ గంగపోశాలు దహన సంస్కరణ నిమిత్తం మృతిని కుటుంబ సభ్యులకు కోరుట్ల తహసీల్దార్ పదివేల రూపాయాలను తక్షణ సహాయం శనివారం అందజేసినట్లు గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలిపారు.గంగపోశాలుకు ముగ్గురు అడపిల్లలు, నిరుపేద కకుటుంబాన్ని అదుకోవాలని సర్పంచ్ అన్నారు.

# లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామానికి చెందిన పలువురికి మంజూరై సీఎం సహాయనిధి చెక్కులను మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ పాష శనివారం లబ్దిదారులకు మంత్రి క్యాంపు కార్యాలయం కరీంనగర్‌లో అందజేశారు. మూల కిషన్‌రెడ్డి రూ45 వేయిలు, పలుమారు రాధ రూ.17 వేయిలు, కట్కూరి ప్రత్యూష, బేతి వైకుంఠం లకు రూ.20 వేయిలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైనట్లు జానీ పాష తెలిపారు. మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన అధికారులు

చొప్పదండి ప్రభాతవార్త:



పురపాలక సంఘం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్‌ల ఆద్వర్యంలో పట్టణంలోని ఝాన్సీ విద్యాలయం నుండి నవోదయ విద్యాలయం వరకు నిర్మించనున్న సెంట్రల్‌లైటింగ్ నిర్మాణం కోసం రోడ్డు వెడల్పు సర్వీసు రోడ్డు, డ్రైనేజి, డివైడర్ ఏర్పాటు మొదలగు పనులు యొక్క కొలతలు హద్దులు నిర్ణయించి ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్‌పర్సన్ గుర్రం నీరజ మాట్లాడుతూ సెంట్రల్‌లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని ఇదివరకే అధికారులకు తెలియజేయడం జరిగిందని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారని అన్నారు. చొప్పదండి పట్టణాన్ని సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అందుకు ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి మహేష్, టిపిఎస్ తిరుపతమ్మ, నాయకులుఇప్పనపల్లి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి నరేష్, పెరుమాండ్ల గంగయ్య, మహేశుని మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు

**బిజెపి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు.**

**చండూర్ మండలంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా చండూర్ మండలం తాస్కానిగూడెం,బొడంగి పర్తి గ్రామాల్లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామ ముఖ్య నాయకులు,మిత్రపక్షాల నాయకులు, యువకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ప్రతి గడపగడపకు కాలినడకన తిరుగుతూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం తాస్కానిగూడెంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిజెపి నాయకులు చేసే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని,తగిన రీతిలో బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని,అందుకు మునుగోడులో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ నమూనా బ్యాలెట్ బాక్స్‌లను ప్రజలకు చూపిస్తూ ఓటు ఏ విధంగా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించారు.మంత్రి ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలపుకోసం ప్రచారం నిర్వహించారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన

**ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ స్నేహలత**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ట్రాక్టర్ మోటర్‌సైకిల్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో రాఘవపట్నం తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ సోదరుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరణించగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత దహనసంస్కరణలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే శ్రీనివాస్ మరణం చాలా భాదాకరం అని గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు.



# జగిత్యాల పట్టణ మేరు సంఘం ఎన్నికలు నేడు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ మేరు సంఘం ఎన్నికలు ఈ ఆదివారం రోజు నిర్వహించడం జరుగుతుందని,ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటింగ్ సమయం అని,4గంటలకు ఓట్ల లెక్కింపు,ఫలితాల ప్రకటన అదే రోజు ఉంటుందని,12 అభ్యర్థులు 5 పదవులకు పోటీలో ఉన్నారని,కావున మేరు కులస్తులు తప్పనిసరిగా ఓటు హక్కుని వినియోగించుకోవాలని మేరు ఎన్నికల కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.సభ్యులు వోదెల గంగాధర్,కొక్కు శ్రీనివాస్,రాగిల్ల వెంకటేష్ ,రాపర్తి లక్ష్మినారాయణ,సంఘ రాజారాం,పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి కొమురయ్య ఇటీవల మృతిచెందాడు. శనివారం మృతుడి కుటుంబానికి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు 50కిలోల బియ్యాన్ని అందజేయగా, గ్రామ బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాపాకఅనిల్, కొల్లూరి విజయ్‌కాంత్, పోచంపల్లి శ్రీనివాస్, దాసరి రమేష్, సుంక అజయ్, ఆసరి రాజు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ పశు వైద్యశాల పరిధిలో గల లింగాపూర్ గ్రామంలో శనివారం పశు వైద్యాధికారి ముందస్తుగా పశువులకు రోగ నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పశువైధ్యాధికారి మాధవ రావు మాట్లాడుతూ.... గ్రామాల్లో పశువులకు ముద్ద చర్మ వ్యాధులు సోకుతున్నాయని రైతులు గమనించి టీకాలను ఇప్పిచ్చుకోగలరని అన్నారు. ఈ సందర్భంగా పాడి పశువులకు, గేదేలకు రోగ నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతం వీరారెడ్డి, ఆరిఫ్ అహ్మద్, ఓఎస్ అమీర్ ఖాన్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ది వరకు రహదారి మరమ్మతులు చేపట్టండి

**-మానకొండూర్‌లో ఇల్లు నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లించాలి**

**-కాంగ్రేస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్**

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూర్ నుండి వెల్ది గ్రామం వరకు వెళ్లే ప్రధాన రహదారి వెంటనే



మరమ్మతులు చేపట్టాలని కాంగ్రేస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానకొండూర్ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు లో భాగంగా చెరువు కట్ట నుండి తూర్పు దర్వాజ వరకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఆర్థికంగా వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అద్దెభవనంలో కొనసాగుతున్న గ్రాంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ప్రధాన రహదారులన్ని మరమ్మత్తులకు నోచుకోక గుంతల రోడ్లపై ప్రయాణించవలసిన ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మండల కేంద్రంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్, మండల ప్రధాన కార్యదర్శి బాకారపు శ్రీనివాస్, మానకొండూర్ గ్రామశాఖ అధ్యక్షుడు అపరాజు శ్రీనివాసరావు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, మాజీ ఎంపీపీ మాతంగి లింగయ్య, మర్రి ఓదయ్య, దేవంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు టేకుమల్ల అంజయ్య, జిల్లెల చంద్రయ్య, యువ నాయకుడు కొండ్ర సురేష్, మాఆర్త రాజయ్య పాల్గొన్నారు.




# ప్రపంచ శాంతి కోసం పీస్ పోస్టర్ కాంటెస్ట్ పోటీలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



ప్రపంచ శాంతి కోసం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతి సంవత్సరం పీస్ పోస్టర్ కాంటెస్ట్ చిత్రలేఖన పోటీలు చేపడుతున్నట్లు లయన్ చాప కిశోర్ తెలిపారు. ఈ పోటీల్లో 11, 12,13సంవత్సరాల విద్యార్థులు అర్హులని, 320జీ జిల్లాలో మొత్తం 80లయన్స్ క్లబ్‌లు పాల్గొంటాయని జిల్లాలో గెలిచిన వారిని మల్లిపుల్ లెవల్లో, మల్లిపుల్లో గెలిచిన వారిని నేషనల్ లెవల్లో, నేషనల్లో గెలిచిన వారిని ఇంటర్నేషనల్ లెవల్‌కు పంపించడం జరుగుతుందని కిశోర్ పేర్కొన్నారు. 320జీ జిలా ్లలోని క్లబ్‌లు నవంబర్ 15న తేది వరకు చిత్రలేఖనాలు పంపాల్సి ఉంటుందని, పోటీలకు పాల్గొనేవారు 944000853నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# మున్సిపల్ అధికారుల ప్రత్యేక దాడులు

*కోరుట్ల, ప్రభాతవార్త*

ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న పలు దుకాణాలు, మాంసం విక్రయ కేంద్రాలు,



ఇతర షాపుల్లో మున్సిపల్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిషేదిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. అనంతరం శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ మాట్లాడుతూ నిషేదిత ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవని, బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిసె ్టంట్ ఆకు అంజయ ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ఫ్రెషర్స్‌డే

**ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్**

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీచైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేంధర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు.క్రమశిక్షణ పట్టుదలతో విద్య అభ్యసించాలని ,విద్యార్థులు స్వయంకృషితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.నృత్యాలు,ఆట,పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నేరెళ్ల మల్లేషం గౌడ్,అద్యాపక బృందం పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాదయనిధి

### చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర..

ఆపదలో ఉన్న పేదవారికి ఆపన్నహస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి



ఉపయోగపడుతుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం చర్లపల్లి(ఎన్)గ్రామానికి చెందిన ఎ. ఓదవ్వ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు వైద్య ఖర్చులకు డబ్బులు లేకపోడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు.వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా అక్ష రూపాయులు ఎల్వోసి అందించారు.వెంటనే స్పందించి బాసటగా నిలుస్తానని అన్నారు.ప్వందించిన శాసనసభ్యులకు, మఖ్యమంత్రి చంద్రశేకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లోకిని ఎల్లయ్య,నాయకులు నవీన్‌రావు, అట్ల రాజిరెడ్డి,వేముల అంజీ,వేముల బాస్కర్,తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ వేగవంతం చేయాలి

### పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

### ధరణి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి అధికారులతో జూమ్ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి.రవి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులలో జాప్యం ఉండకుండా పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.చెక్కుల పంపిణీలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధరణి ద్వారా ఆన్‌లైన్‌లో



వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలని తహాశీల్దారులను ఆదేశించారు.ఏఏ గ్రామాల్లో ఏఏ సర్వే నంబర్లు జెన్యూన్‌గా ఉన్నాయో మీ సేవ ఆపరేటర్‌తో కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు సూచించారు.ధరణిలో పేరు మార్పు,భూమి స్వభావం యొక్క మార్పు,భూమి వర్గీకరణ మార్పు,భూమి రకం మార్పు,భూమి విస్తీర్ణం సవరణ,మిస్సింగ్ సర్వే/సబ్ డివిజన్ నెంబర్,నోషనల్ ఖాతా(అన్ని రకాలు) నుండి పట్టా భూమిగా బదిలీ చేయడం,భూమిరకం మార్పు,భూమి వినియోగాన్ని నాలా నుండి వ్యవసాయానికి మార్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలు పెండింగ్‌లో లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బిఎల్‌ఓలకు ఎన్నికల గురించి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ బి.లత,ఎల్‌డియం. వెంకట్ రెడ్డి ,ఏడిమైన్స్ విజయ్ కుమార్ ,ఆర్‌డిఓలు మాధురి ,వినోద్ కుమార్ ,కలెక్టోరేట్ సుపరిడెంట్లు,అధికారులు,తహాశీల్దార్లు,నాయబ్ తహాశీల్దార్లు పాల్గొన్నారు.

## నవ్య జూనియర్ కాలేజిలో ఘనంగా "ఫ్రెషర్స్‌డే"

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల వారు ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డేకి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పి చైర్‌పర్సన్ దావా వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్




డా.భోగ శ్రావణ ప్రవీణ్ .సంప్రదాయ బద్దంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి దేవికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు .చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు కలల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కలల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు.ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ముందడుగు వెయ్యాలని,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును ఆపొద్దని సూచించారు.అన్నిటికి తట్టుకొని ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం



వరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ ఈశ్వర్,ఆద్యాపక బృందం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెరాస ప్రభుత్వంలో కులవృత్తుల అభివృద్ధి

### ఎంపిటిసి పొడేటి సతీష్

వెల్గటూర్,ప్రభాతవార్త :

తెరాస ప్రభుత్వంలో కులవృత్తుల బలోపేతానికి భారీగా నిధులు కేటాయించి కుటుంబాల ఆర్థికవృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిటిసి పొడేటి సతీష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్తంభంపల్లి చెరువులోకి సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 2 లక్షల చేపపిల్లలు ప్రభుత్వం మంజూరు చేసింది.శనివారం మత్స్య శాఖ అధికారులు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులతో కలిసి చెరువులోకి సతీష్ మాట్లాడారు.ప్రభుత్వం కులవృత్తుల వారికి నిధులు కేటాయించి తీసుకున్నా సాహసోపేత నిర్ణయాల వలన మత్స్యకారుల వలసలు నిలిచి,వారి జీవితాల్లో వెలుగులు నిండాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నాగుల రాజయ్య,ప్రధాన కార్యదర్శి గుమ్ముల శంకరయ్య,ఉపాధ్యాక్షుడు గుమ్ముల గంగయ్య,డైరెక్టర్లు నాగుల రమేష్,బోరే ఉషయ్య,నాగుల రమేష్,సభ్యులు పాల్గొన్నారు.



## "మాదిగల అలయ్-బలయ్" ని విజయవంతం చేయండి

### జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల అలయ్-బలయ్‌ని విజయవంతం చేయలని జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.శనివారం జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో నవంబర్ 07న ఉస్మానియా యూనివర్సిటీ,హైదరాబాద్ వేదికగా జరిగే మాదిగల అలయ్–బలయ్ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు(మాదిగ జెఎసి) మెడపట్ల దుబ్బయ్య,మాదిగ జెఏసి నాయకులు గుడికందుల మహేష్,గాలిపెల్లి రాజేంధర్,మోతె రాజేశ్,సిరిసిల్ల అనిల్,న్యాడల విజయ్,మెడపట్ల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ప్రచారానికి వెళ్లిన జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్లు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పిలుపుమేరకు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఆర్‌ఎస్ పార్టీ జగిత్యాల కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారానికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొడ్ల జగదీష్,మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పంబాల రాంకుమార్,మున్సిపల్ కౌన్సిల్ పురం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట మల్లిఖార్జున్,బద్దం జగన్మోహన్ రెడ్డి,కౌన్సిలర్ కూతురు రాజేశ్,తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త,గంగాధర

ప్రభ్రుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాదర మండలంలోని నర్సింహులపల్లి, తదితర ,గ్రామాలలో ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించి మాట్లాడారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. తెలంగాణాలో రైతులకోసం పోరాడిన రైతు భాంధవుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యకి అయినందున ధాన్యం కొనుగోల్లు చేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారని అన్నారు.కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మ వద్దని సూచించారు..ఈకార్యక్రమంలో కొండగట్టుదేవస్థానం ఆలయకమిటి సభ్యులు పుల్కం నర్సయ్య,గంగాధర మార్కెట్‌కమిటిచైర్మన్ లోకిని ఎల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్,రైతు సంమన్వసంఘం అధ్యక్షులు పుల్కం గంగన్న, టిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు మేచినేని నవీన్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మడ్లపెల్లి గంగాధర్,గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## శ్రీమల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ ఇచ్చిన హామీ మేరకు



పేరిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో నూతనంగా చేపట్టనున్న శ్రీ మల్లన్న స్వామి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయంగా రూ.30వేలను డా.జెఎన్.వెంకట్ సతీమణి, బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు డా.జెఎన్.సునీత వెంకట్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరుక సంఘ సభ్యులు రాజరెడ్డి, రాజు, రాజేష్, బిజెపి నాయకులు గుండు భూమగౌడ్, నవీన్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమొరెడ్డి విజయ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మండల కేంద్రానికి చెందిన బిటెక్ చదువుతున్న విద్యార్థి నల్ల వంశీ



ఇటీవల ఉరి వేసుకుని మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి విజయ్ ఆజాద్ శనివారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు భైరవేని శశిగౌడ్, హరీస్, సురభి ఆశోక్, పెంట ప్రణయ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు గర్జన సభను విజయవంతం చేయాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**
రైతుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 13వ తేదీన సికింద్రాబాద్‌లో తలపెట్టిన రైతు గర్జన సభకు పార్టీలకతీతంగా రైతులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు సంపత్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పులి లక్ష్మీపతిగౌడ్, నాయకులు దారం చంద్రం, పులి సత్యం పాల్గొన్నారు.



## రాష్ట్రంలో సిపిఎస్ రద్దు చేయాలి-దేశానికి ఆదర్శంగా నిలవాలి

### -టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
ఉద్యోగుల సామాజిక భద్రతకు ముప్పుగా మారిన చందాతో కూడిన పెన్షన్ పథకం(సిపిఎస్)ను రాష్ట్రంలో రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2004లో అప్పటి బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిందని విమర్శించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. పర్యవేక్షణ అధికారులు లేరు, మూడోవంతు ఉన్నత పాఠశాలల్లో హెచ్.ఎంలు లేరు. ప్రతి ఉన్నత పాఠశాలలో సగటున సబ్జెక్టు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రమోషణ్ కోసం ఎదురు చూస్తున్నారాని టిఆర్‌టిఎఫ్ పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మీనమేషాలు లెక్కించడం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. ఎజెన్సి అలవెన్సులు, విభిన్న ప్రతిభావంతుడైన ఉద్యోగులు కన్వియన్స్ అలవెన్స్ పిఆర్సీ సిఫారసు పెంచుతూ జిఒలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ మల్లాపూర్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజు, నేరేళ్ళ ప్రశాంత్, రాష్ట్ర, జిల్లా నాయకులు భూమేశ్వర్, గంగాధర్, రామన్, రాజరత్నం, ముబిన్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష తగదు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**
కోరుట్ల నియోజకవర్గంలోని ఎస్సి కులాలకు చెందిన ప్రజాప్రతినిధులకు కనీస ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని, దళిత ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష తగదని అంబేద్కర్ సంఘ నాయకుడు, వేంపేట గ్రామ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26న చెరువు పక్కన గల భూమి కొలవడానికి సర్వే పూర్తి చేస్తుండగా విషయం తెలుసుకున్న సర్పంచ్ కోరెపు శ్యామల-మురళి భర్తతో సహావెళ్ళి మాకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని సదరు భూమి వివాదంలో ఉందని దానిపై కోర్టు కేసు కూడా ఉందని మాకు సమాచారం ఇస్తే బాగుండేదని ఇట్టి సమస్య చాలా సున్నితమైనదని అధికారుతలో తెలిపారు. అట్టి అధికారులు మీతో మాకు అవసరం లేదంటూ మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని ఏమి చేసుకుంటారో చేసుకొండి అని ఇష్టారీతినా సమాధానమిచ్చారాని ఇది ఖచ్చితంగా కుల వివక్షే అని తెలిపారు. కనీసం గ్రామ సర్పంచ్‌కి సమాచారం ఇవ్వకుండా, అడిగినా ఎస్సి కులస్థురాలు సర్పంచ్ కావడం పట్ల మా ఇష్టం, మీకేంది చెప్పేది అని అహంకారంతో మాట్లాడినా అ ఆధికారిపై తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు

### - పీఏసీఎస్ పోతుగల్ ఆధ్వర్యంలో ఎనిమిది కేంద్రాలు ప్రారంభం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
పోతుగల్ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు మండలంలోని తుర్కపల్లె, ఆవునూరు, రామలక్ష్మణపల్లె, కొండాపూర్, గూడూరు, మద్దికుంట, గన్నేవానిపల్లె, పోతుగల్ మొత్తం ఎనిమిది గ్రామాల్లో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులతో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజేశంగౌడ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రెండువేల నలభై రూపాయల మద్దతు ధర చెల్లిస్తున్నందున రైతులు దళారులకు ధాన్యం అమ్ముకోకుండా సొసైటీకి సహకరించి మీరు లబ్దిపొందాలని చైర్మన్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వడ్లను ఎగపోయమని, తరుగు, తాలు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని కొనుగోలు కేంద్రంలో మొదటి రైతుకు ఒక బస్తా ధాన్యాన్ని ఎన్ని కిలోలు కాంటా పెడతారో చివరి రైతు వరకు కూడా అంతే ధాన్యాన్ని కాంటా పెట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా చైర్మన్ రైతులతో మాట్లాడుతూ గన్నీ సంచులు, సుతిల్ తాల్ల కొరత లేదని మిల్లర్లతో మాట్లాడి గతంలో జరిగిన ఇబ్బందులు రైతులకు ఇప్పుడు కలగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ పీఏసీఎస్ డైరెక్టర్లు సిబ్బంది నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆశిరెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేస్తున్నారు. గ్రామంలో చెరువు కట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని జేసీబీ, బ్లేడ్ ట్రాక్టర్ ఏర్పాటు చేసి చదును చేశారు. గ్రామానికి చెందిన కొంతమంది అధికారుల కన్నుగప్పి భూకబ్జాకు పాల్పడుతున్నారు. శనివారం ప్రభుత్వ భూమిని జేసీబీతో చదును చేస్తున్న విషయం తెలియడంతో వార్త సేకరణకు వెళ్లిన విలేకరులను చూసి పరారయ్యారు. ఈ విషయమైన చందుర్తి తహసీల్దార్ మహమ్మద్ మజీద్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సంఘటన స్థలానికి రెవెన్యూ సిబ్బందిని పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో దీపావళి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలను వెలిగించి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో దీపావళి సందర్భంగా కార్తీకమాసం వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పద్మ, రాధిక పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## బిపి,షుగర్ వ్యాధి గ్రస్తులకు ఉచిత కిట్‌బ్యాగులు అందజేత

**ప్రభాతవార్త,గంగాధర.**
గంగాధర,కురిక్యాల గ్రామలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత కిట్ బ్యాగులు అందించినట్లు గంగాధర సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్,నవీన్‌రావులు శనివారం తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు సింధూజ సూచనల మేరకు పరిక్షలు నిర్వహించి కిట్‌లు అందించినట్లు తెలిపారు.ఉదయం మధ్యాహ్నం మాత్రలు వేసుకునే విధంగా రూపొందించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# సర్టిఫికేట్ల కష్టాలు..

**-రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు**

**-పని చేయని రెవెన్యూ అధికారులు**

**-గ్యాప్,క్యాస్ట్,లోకల్,ఇన్‌కం సర్టిఫికేట్ల కోసం తిప్పలు**

**-మిగితా మండలాల్లో వెంటనే జారీ చేస్తున్న అధికారులు**

**-జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న నిరుద్యోగులు,విద్యార్థులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

మొదటి నుంచి రెవెన్యూ అధికారుల పట్ల ప్రజల్లో విశ్వాసం లేకున్నప్పటికి తప్పని పరిస్థితుల్లో ఆఫీస్‌కు వెళ్లుతున్న ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అందులో భాగంగానే నిరుద్యోగుల, విద్యార్థుల పట్ల రెవెన్యూ అధికారుల వ్యవహరిస్తున్న తీరుతో కూడా ఉన్న విశ్వాసాన్ని కోల్పోతున్నారు.ఆయా అవసరాల కోసం సర్టిఫికేట్లు పొందెందుకు రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పని చేసే వారే కరువయ్యారు. ఈ నెల 31న బీడి కార్మికుల స్కాలర్‌షిప్ ఆఖరు తేది కావడంతో వివిధ సర్టిఫికేట్ల కోసం రోజుల తరబడి మీసేవా, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సిర్టఫికేట్లను జారీ చేయడం లేదు. గడువు తీరిన తరువాత సర్టిఫికేట్లు ఏమి చేసుకోవాలనీ విద్యార్థులు. నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయా సర్టిఫికేట్ల అవసరాల కోసం వచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులతో కిక్కిరిసిపోతుంది. ఇటీవల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుళ్ల ఉద్యోగుల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు వచ్చిన విషయం తెలిసిందే. సెలెక్ట్ అయిన అభ్యర్థులు గ్యాప్ సర్టిఫికేట్ల కోసం తహసీల్దార్ కార్యాలయంకు వస్తే వారం రోజుల తర్వాత రావాలనీ మాట వినబడడంతో ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా విద్యార్థులకు క్యాస్ట్, లోకల్,ఇన్‌కం సర్టిఫికేట్ల కోసం మీ సేవాలో దరఖాస్తు చేసుకోగా, వారు వెంటనే లాగిన్ చేయడంతో వాటిని తీసుకోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి నిరాశే మిగిలింది. వారం, పది రోజుల తర్వాత రావాలనీ అధికారులు చెప్పడంతో ఏమి చేయాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగితా మండలాల్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సర్టిఫికేట్లను అధికారులు జారీ చేస్తున్నారని, ఇక్కడ మాత్రం దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దరఖాస్తు ఫారాలు పట్టుకొని రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగినఅధికారులు పనులు చేయకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రానికి రావాలంటే ఆయా గ్రామాల నుంచి బస్సు సౌకర్యం లేకపోవడంతో వాహనాలు లేని విద్యార్థులు నిత్యం ప్రైవేట్ వాహనాలలో రావడం కష్టంగా మారింది. రవాణా సౌకర్యం లేకపోవడం, ఆఫీస్‌కు వస్తే అధికారులు పని చేయకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. కాగా ఆఫీస్‌లో సిబ్బంది కొరత ఉందనే కుంటి చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని,గడువు అయిపోయిన తర్వాత సర్టిఫికేట్లు ఎందుకు ఉపయోగపడుతయాని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, తమకు వెంటనే సర్టిఫికేట్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలనీ మండల నిరుద్యోగులు, విద్యార్థులు కోరుతున్నారు.



# బాలల సంరక్షణ మన అందరి బాధ్యత..

**-చైల్డ్ హెల్ప్ లైన్ కోసం-1098**

**-ఏఎస్పై శ్రీనివాస్‌రెడ్డి**

కోనరావుపేట,ప్రభాతవార్త

బాలల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలనీ ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు, వారి సంరక్షణ బాధ్యతల పై విద్యార్థులు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్య విహహాలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలన్నారు. బాల్య వివాహాలతో ఎంత నష్టం వాటిల్లుతో తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. 2006 బాల్య వివాహ నిషేద చట్టం ప్రకారం అబ్బాయికి 21,అమ్మాయికి 18 సంవత్సరాలు నిండా వివాహాలు చేసుకోవద్దన్నారు.పిల్లలు చెడు మార్గాలు బాట పడకుండా,మొబైల్‌లకు అకర్షితులకు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకునే పిల్లలు పనులకు వెళ్లితే, అనాధ పిల్లలకు కనబడితే వారికి చేయూతనందించేందుకు హెల్ప్ లైన్ కోసం డయల్ 1098 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ,చైల్డ్ హెల్ఫ్ లైన్ కోఆర్డినేటర్ త్రివేణి,హెచ్ఎం పద్మజ,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కుంగ్ ఫూలో సత్తా చాటి బంగారు పతకాన్ని సాధించిన బండి శ్రీనిత్య

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మూడవ తరగతి విద్యార్థిని బండి శ్రీనిత్య ఈ నెల 23న వరంగల్‌లో దమ్మి కా కాయ్ శుటోరియో వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండవ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకాన్ని సాధించడం పట్ల మండల విద్యాధికారి శ్రీనివాసదీక్షితులు మండల మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శాలువా బొకేతో సన్మానించి అభినందించారు. గతంలో కరోనా సమయంలో వరంగల్‌లో జరిగిన జాతీయ కుంగ్ ఫూ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన శ్రీనిత్య ఈయేడు కూడా బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించడం ద్వారా శారీరక పెరుగుదల పెరిగి ఆపద సమయంలో తమను తాము రక్షించుకొని ఇతరులను ఆపద సమయంలో రక్షించగలుగుతారని, జీవితంలో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, గుర్రం మల్లారెడ్డి, ప్రతాప నవీన్, ఎడ్ల కిషన్, వంకాయల లక్ష్మీరాజం, విక్కుర్తి లక్ష్మీనారాయణ, శ్రీనివాసచారి, సంజీవ్, శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతిరావు, జగన్నాథచార్య, స్వరాజ్యలక్ష్మి, చంద్రకళ, మధుర మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ వసతి గృహంలో సకల సౌకర్యాలు

అరుద్రంగి, ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు రుద్రంగి ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. రుద్రంగి సంక్షేమ గృహంలో 85 మంది విద్యార్థులకు ప్రభుత్వం పరుపులు, బెడ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్రస్వామి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చికెన్ బిర్యాని, పాలు, కోడిగుడ్లు, పండ్లు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహంలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, పాలు, రాత్రి పండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచిత పాఠ్య పుస్తకాలను కూడా అందించడం జరుగుతుందన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

కొడిమ్యాల ప్రభాత వార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనిర్ కళాశాలలో శనివారం



రోజున "ఫ్రెషర్స్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలప్రిన్సిపల్ ఎం. సంజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విదార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అధ్యాపకులు తీవ్రంగా కృషి చేస్తునారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి తమ జీవిత లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మానిటరింగ్

కొడిమ్యాల ప్రభాత వార్త:

ఎఫ్.ఎల్.ఎన్. (తొలిమెట్టు) మానిటరింగ్‌లో భాగంగా పూడూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ అర్కాల శ్రీనివాస్ గారు ప్రాథమిక పాఠశాల నర్సింహులపల్లి, గౌరాపూర్ పాఠశాలలను సందర్శించినారు. ఉపాధ్యాయుల బోధనను వివిధ రికార్డులను పరిశీలించడం జరిగింది. సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగైన బోధన కొరకు ఫలితాల కొరకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వెంకటేశం, ఉపాధ్యాయులు హేమలత, సి.ఆర్.పి.లు సరిత, తులసి లు పాల్గొన్నారు.

# బెటాలియం అధ్వర్యంలో పూట్ ర్యాలీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సర్దాపూర్ 17వ బెటాలియంలో పూట్ ర్యాలీని శనివారం కమాండెంట్ సుబ్రమణ్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ



పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పూట్ ర్యాలీని నిర్వహించుకొవడం జరిగిందన్నారు.విధి నిర్వహణలో ప్రాణలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ర్యాలీని సర్దాపూర్ బెటాలియం నుండి జెగ్గరావుపల్లి,పెద్దూరు వరకు ర్యాలీని కొనసాగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అస్టిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న మున్సిపల్ సాధారణ సమావేశం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

మున్సిపల్ సాధారణ సమావేశం ఈ నెల 31న మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శనివారం ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన సమావేశంలో పలు అంశలును చర్చిండం జరుగుతుందని తెలిపారు..



# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల విషయంలో దగా పడిన, మోసపోయిన బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐఎంఎల్, ప్రజా పంథా ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, మారుత రామన్న, పెండ్యాల రమేష్‌లు ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార పార్టీ ప్రతినిధులు పూర్తిగా ఈ కుంభకోణంలో ఉన్నప్పటికిని రాష్ట్ర ప్రభుత్వంలో చలన లేదని వారు పేర్కొన్నారు. కోట్ల రూపాయల కుంభ కోణం జరిగినప్పటిక, మోసపోయిన బాధితులు ఆత్మహత్య చేసుకుంటున్నప్పటికిని తెలంగాణ ప్రభుత్వం ఇంత వరకు స్పందించలేదని ఆ ప్రకటనలో వారు తీవ్రంగా ఆక్షేపించారు. అధికార పార్టీ నేతలను, ప్రజాప్రతినిధులను కాపాడటానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో జోక్యం లేదని వారు ఆరోపించారు. సబ్ కాంట్రాక్టర్లుగా ఉన్న మోహన్ గౌడ్, గుండురాజులు కార్మికుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలను ప్రభుత్వ పర్యవేక్షణలో గానీ, లేబర్ అధికారుల సమక్షంలో గానీ, మేధావుల సమక్షంలో గానీ బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించే విధంగా సబ్ కాంట్రాక్టర్లపై, బాధితుల వద్ద నుంచి వసూలు చేసిన దళారులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యచరణ రూపొందించాలని వారు అభిప్రాయపడ్డారు. పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించకపోవడం, మోసపోయిన బాధితులందరికీ డబ్బులు ఇవ్వలేదు కనుక మేము ఇవ్వలేకపోయాం అనడం సరికాదని, ఏ విధంగా అయితే దళారుల నుంచి డబ్బులు వసూలు చేయగలమో ఆ విధంగా పోరాట రూపకల్పన చేయాలని, అంతేకానీ పోరాటం చేయాలని, కేవలం లాబీయింగ్ ఒత్తిది ద్వారా సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు. బాధితులంతా మనో ధైర్యాన్ని, ఆత్మ స్థైర్యాన్ని కొల్పోకుండా అంతిమంగా పోరాటమే మార్గంగా ముందుకు సాగాలని, మీ వెంట విప్లవ శక్తులుగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఎప్పుడూ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని వారు తెలిపారు.



# సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళాలు

**- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు, గ్రామస్థులు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ దేవాలయం నిర్మాణం కోసం ఇద్దరు దాతుల ముందుకు వచ్చి భారీగా విరాళాన్ని అందజేశారు. వరంగల్ పట్టణానికి చెందిన ఎస్సార్ విద్యా సంస్థల అధినేత సుమతి వర్ధ రెడ్డి 1,50,000 రూపాయలను ఆలయ నిర్మాణం కోసం విరాళంగా అందజేశారు. అదేవిధంగా ఖమ్మంపల్లి వాసి వరంగల్‌లో నివసిస్తున్న చంద్రుపట్ల రమణారెడ్డి 2లక్షల రూపాయలను ఆలయ నిర్మాణానికై విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని నగదు రూపంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సముద్రాల రమేష్‌కు శనివారం అందజేశారు. కాగా భారీగా విరాళాన్ని అందజేసిన ఎస్సార్ విద్యా సంస్థల అధినేత సుమతి వర్ధ రెడ్డికి, చంద్రుపట్ల రమణారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి టూటౌన్ పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి తెలంగాణ చౌరస్తా, షిర్కె చౌరస్తా, 9వ ఇంక్లయిన్, షాపింగ్ కాంప్లెక్స్ చౌరస్తా వద్ద ఆకస్మికంగా శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ప్లేట్ టాంపరింగ్‌తో నడుపుతున్న 42వాహనాలను పట్టుకొని వారికి కౌన్సెలింగ్ చేసి, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి జరిమానాలు విధించారు. కార్యక్రమంలో సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ ఎస్‌ఐలు టి.కళాధర్ రెడ్డి, పి.శ్యాంపటేల్ ఉన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో 15లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి ఆ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్ శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు ఈర్ల ఓదెలు, పుల్లూరి లింగయ్య, అట్ల జగన్న, కేసారపు రాయపోశం, లంక రాజమల్లు, పొట్ల మల్లయ్య, ఈర్ల అమృతక్క, కుక్క లక్ష్మి, రత్న సారయ్య, కాంట్రాక్టర్ మురళీక్రిష్ణ, రంగు ప్రశాంత్, డివిజన్ ప్రజలున్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కేంద్ర ఎరువుల, రసాయన శాఖ కార్యదర్శి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నవంబర్ 12న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను కేంద్ర ఎరువుల, రసాయన శాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. శనివారం ఆర్‌ఎఫ్‌సిఎల్ ప్లాంట్, ఎన్టీపీసీలోని హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించారు. నవంబర్ 12న ఆర్‌ఎఫ్‌సిఎల్ ఎరువుల కర్మాగారానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరై ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్న నేపథ్యంలో ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మ గాంధీ స్టేడియంలో గల హెలిప్యాడ్, ప్రధాన సభ ప్రాంగణం, ఎరువుల కర్మాగారంలో ప్రధాని పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి రూపేష్ కుమార్, ఎన్టీపీసీ సిజిఎం సునీల్ కుమార్, ఎరువుల కర్మాగారం జిఎం జా, మంచిర్యాల డిసిపి అఖిల్ మహాజన్, రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, సిఐ కణతల లక్ష్మినారాయణ, రామగుండం తహశీల్దార్ జావెద్ పాషా, సంబంధిత అధికారులున్నారు.

# పార్లమెంట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 17న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ భవన్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు సాయవేణి సతీష్, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, సిరిపురం నర్సయ్య, ఎల్లావుల కోటయ్య, బీముని నారాయణ, గరిగంటి మల్లేష్, శివ, జల్ల తిరుపతి, నీలం ఆంజనేయులు తదితరులున్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ I జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం రీజియన్‌లో గల సుందిల్ల, ముస్త్యాల, చందనాపూర్ గ్రామాలకు సంబంధించిన సింగరేణి భూసేకరణ సమస్యలు, భూ అనుమతులు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీల గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను, డైరెక్టర్ ఆర్‌అండ్‌ఆర్ కమీషనర్ రుసుబ్ దత్తంను, అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ నర్సింహమూర్తిని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ శనివారం కలిశారు. సింగరేణి భూసేకరణ, భూ అనుమతులకు సంబంధించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, భూ అనుమతులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని జిఎం కోరారు.

# విద్యార్థులకు యూనిఫారంల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని పోతారం జడ్పిహెచ్‌ఎస్, ఎంపిహెచ్‌ఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన యూనిఫారాలను శనివారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యాబోధనను ప్రభుత్వం అందిస్తుందని సర్పంచ్ మహేందర్ అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# సబ్ స్టేషన్‌ను సందర్శించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



డ్రాగ్ లైన్ యార్డ్ వద్ద ఉన్న నార్త్ సబ్ స్టేషన్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఓసిపి 3 సిహెచ్‌పి ఆధునీకరణ పనుల్లో భాగంగా పవర్ సప్లై కోసం సబ్ స్టేషన్‌ను సందర్శించి అక్కడ చేయాల్సిన పనులను అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ తదితరులున్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షసమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




నవంబర్ 3న నిర్వహించనున్న జిడికె 7ఎల్‌ఇపి గని ప్రజాభిప్రాయ సేకరణపై సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ఏరియా ముఖ్య విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రజాభిప్రాయ సేకరణకు చేయాల్సి ఏర్పాట్లల అధికారులకు వర్క్ అలర్ట్ చేస ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈసమావేశంలో ఆర్జీ 2 ఏరియాలోని ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలోనిర్వహిస్తున్న పోడు భూముల సర్వేనువేగవంతం చేయాలి

### అదనపుకలెక్టర్‌వి.లక్ష్మీనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పోడు భూములకు పట్టాలు జారీకై క్షేత్ర స్థాయిలోఆర్‌వోఎఫ్‌ఆర్ మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న పోడు భూములసర్వేను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం సమీకృతజిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ పోడు భూముల సర్వే పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సంబంధించి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, రోజూ వారీ లక్ష్యం మేరకు టీం సభ్యులు సర్వే చేసి సాగు చేస్తున్న వివరాలను, సాంకేతికతను వినియోగిస్తూ సరిహద్దువివరాలను, రైతుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. యాప్‌లోని వివరాలతో రికార్డు ప్రకారం వ్యత్యాసం ఉండకూడదని, సర్వే నిర్వహణ సమయంలో అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నమూనా ఫారంలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పూర్తి చేసిన సర్వేలో యాప్ ప్రకారం, రికార్డు ప్రకారం ఉన్న వివరాలను, క్షేత్ర స్థాయిలో పరిశీలనలో వాస్తవ పరిస్థితులను గుర్తించి నమోదు చేసి వివరాలను పరిశీలించారు. సమావేశంలో డిఎఫ్ఓ శివయ్య, ఆర్‌ఐలు, సెక్షన్ సహాయకులు చంద్రమోహన్, గౌతం, పంచాయతీ సెక్రటరీలు, అటవీ, రెవెన్యూ, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.



## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని గుండారం గ్రామానికి చెంది మేడి లక్ష్మి అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొ పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 13వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు శనివార గుండారం టప్ప వద్ద లబ్ధిదారురాలికి చెక్‌ను టిఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, కమాన్‌పూర్ మండల తెరాసా ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, గుండారం గ్రామ అధ్యక్షులు దండె కిషన్, గుండారం గ్రామ యూత్ అధ్యక్షులు సిరవేణి వేణు, నాయకులురాచకొండ రవి, పిడుగు అంజి, గొడిశెల స్వామి, కందుల మధు, ఆకుల బాలు, పిట్టల స్వామి, గుర్రాల శంకర్, దండె కనకయ్య, షర్ఫుద్దీన్ తదితరులున్నారు.

## కొత్త అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్ట్‌లు హెల్త్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2022-24 సంవత్సరానికి గానను కొత్తగా అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్ట్‌లు హెల్త్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని,ఇందుకు గాను ముందుగా తమ యొక్క అక్రిడిటేషన్‌కార్డు, ముంబర్ ణెంబర్, మెయిల్ ఐడిని సెల్ నెంబర్ 9550466840కు పంపి డిపిఆర్‌ఓ కార్యాలయం నుంచి లాగిన్ యూజర్ ఐడి, పాస్వర్డ్‌ను పొందాల్సి ఉంటుందని పెద్దపల్లి డిపిఆర్‌ఓ తెలిపారు. లాగిన్ యూజర్ ఐడి, పాస్వర్డ్ తీసుకున్న అనంతరం తమతోపాటు కుటుంబ సభ్యుల, తల్లిదండ్రుల, భార్య, పిల్లలకు సంబంధించిన ఆధార్, ఫోటో, ఇతర వివరాలతో హెల్త్ కార్డు కొరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2017, 2019 సంవత్సరంలో అక్రిడేషన్ కార్డులు పొంది హెల్త్ కార్డు తీసుకున్న జర్నలిస్ట్‌లుమళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వాటిని ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సుల్తాన్‌పూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం పాడి పశువులకు వస్తున్న లంబి స్క్రీన్ టీకాలను ఉచితంగా అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. శనివారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పశుగణనాభివృద్ధి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 26 గర్భకోశ పరీక్షలు 32 దూడలకు నటల నివారణ మంవదులను అందించారు. 200 సాధారణ చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుపతిరెడ్డి, వేణుగోపాల మిత్ర సూపర్వైజర్లు నవాబు జానీ,రాఘవ గోపాలమిత్రుల సమ్మయ్య, మల్లేశం, పక్రుద్దీన్,జనక్స్ కంపెనీ ప్రతినిధి సతీష్,నాగరాజుతో పాటు పాడి రైతులు పాల్గొన్నా

## అంగరానితనం పాటిస్తే కఠిన చర్యలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామాల్లో అంటరానితనం పాటిస్తే చట్టం ప్రకారం చర్యలు తప్పవని తహసీల్దార్ నాగరాజమ్మ అన్నారు. శనివారం గ్రామంలో పౌరహక్కులు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మీసేవకేంద్రాన్ని తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలజలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో

**విద్యార్థులకు ఓపెన్ హౌజ్‌తో బాటు సైబర్ క్రైమ్ జాగ్రత్తలు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



గత వారం రోజుల నుండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో విస్ డమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బొమ్మనపల్లి విద్యార్థులకు శనివారం రోజున ఓపెన్ హౌజ్ నిర్వహించినట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, ఆయుధాల పనితీరు, నేరాల సెక్షన్‌లు, శిక్షలు, వాటి కాలపరిమితి, లాకప్ రూం, ఆయుధాల రూం వంటి వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక ఈ మధ్యలో పలువురు తరుచుగా మోసాలకు గురి అవుతున్న సైబర్ నేరాల సంఘటనల గురించిన కేసుల వివరాలు, బాధితుల గురించి తెలిపారు. మొదట మీ తల్లిదండ్రులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించి జాగ్రత్తలు సూచించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ దూస రాజశేఖర్, మురళీధర్, పరశురాం, సిబ్బంది దేవయ్య, సమ్మయ్య, స్కూల్ కరెస్పాండెంట్ కంది సంధ్య-సంపత్, ప్రిన్సిపాల్ నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సామాన్యులకు ఆర్థిక భరోసా

చిగురుమామిడి, ప్రభాతవార్త



కరెంట్ షాక్‌తో చేయి కోల్పోయిన చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామస్థుడు గంట అరవింద్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం 60వేల రూపాయల చెక్కును శుక్రవారం రోజున గ్రామ ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కత్తుల రమేష్‌లు అందజేశారు. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఆస్పత్రి ఖర్చు కింద కొంకట రాధమ్మకు 29వేలు, మాచమల్ల శంకరయ్యకు 39,500రూపాయల చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాటు అన్ని వర్గాల వారికి అనువైన సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకట బాలయ్య, దరిపెల్లి సంపత్, కొంకట వెంకటస్వామి, కొంకట రవీందర్, సొల్లు శ్రీనివాస్, గంట సమ్మయ్య, గంట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కమాన్‌పూర్ పోలీసులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో సిబ్బంది రెండు బృందాలుగా విడిపోయి ఆకస్మికంగా వాహనాల తనిఖీని శనివారం చేపట్టారు. నెంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ప్లేట్ టాంపరింగ్‌తో నడుపుతున్న 20 వాహనాలను పట్టుకొని వారికి కౌన్సెలింగ చేసి, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ తమ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగ కలిగి ఉండాలని తెలిపారు. వారికి ఈ సందర్భంగా జరిమానా విధించారు.కార్యక్రమంలో ఎఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ రహీం, బాబు, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పనులను పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2లో నవంబర్ 3న నిర్వహించనున్న జిడికె 7ఎల్ఇపి గని ప్రజాభిప్రాయ సేకరణ పనులను ఏరియా జిఎం ఎ.మనోహర్ శనివారం పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు, యూనియన్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మీడియా మిత్రులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట జిడికె టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివిరమణ, గని మెనేజర్ నీలేష్ మహేంద్ర, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

వీర్నపల్లి, ప్రభాతవార్తః

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై అపూర్వరెడ్డి తెలిపారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం వద్ద శనివారం తనిఖీలు చేశామన్నారు. సోదాల్లో వాహనంలో తరలిస్తునన 16 సంచుల్లో ఎనమిది క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. కోనరావుపేట మండల కొండాపూర్‌కు చెందిన గంట భిక్షపతిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## తపాలాశాఖ ప్రమాదభీమా పాలసీని వినియోగించుకోండి

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

భారత ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ధి పొందే విధంగా తపాలా శాఖ ఐపిపిబి(ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంక్) ద్వారా ప్రమాద భీమా అవకాశం కల్పిస్తుంది. పేద, మధ్యతరగతి వారికి వారి వారి ఆర్థిక స్తోమతను బట్టి ప్రీమియం చెల్లించేందుకు తపాలాశాఖ ఐపీపీబీ ద్వారా రెండు రకాల ప్రమాద భీమా సౌకర్యాలను కల్పిస్తుంది. ఏడాదికి 399 రూపాయల ప్రీమియం పాలసీ ద్వారా ప్రమాద భీమా, అదనపు ప్రయోజనాలు, 299 రూపాయల ప్రీమియం పాలసీ ద్వారా సాధారణ ప్రమాద భీమా కల్పిస్తుంది. ఇట్టి భీమా చేసుకున్న తర్వాత ప్రమాదం జరిగి పాలసీదారు మరణించిన ఎడల నామినీకి 10,00,000 ల రూపాయలు అందజేయబడుతుందని ఇట్టి ప్రమాద



భీమా ఐపీపీబీ ద్వారా డబ్బులు చెల్లించి భీమా చేసుకున్న వారికి వర్తిస్తుందని, ప్రమాద భీమా మేలాను ముస్తాబాద్ పోస్ట్ ఆఫీస్ నందు తేది:31-10-2022 సోమవారం రోజున ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఇట్టి సదవకాశంను వినియోగించుకోవాలని ముస్తాబాద్ మండల ప్రజలను సబ్ పోస్ట్ మాస్టర్ ప్రదీప్ పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ఈ పాలసీ చేయదలచుకున్న వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్




లేదా స్టడీ సర్టిఫికెట్, నామినీ ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ లేదా బర్త్ సర్టిఫికెట్ జిరాక్సులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## చేనేత రంగంపై విధించిన జిఎస్టిని రద్దు చేయాలి

**- నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులను పంపిన టిఆర్ఎస్ నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో తెరాస ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలువేరి సంజీవ్ ఆధ్వర్యంలో చేనేత రంగంపై కేంద్ర బిజెపి ప్రేభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ మంత్రి కేటిఆర్ పిలుపుతో




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత రంగంపై విధించిన జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకారపు రవీందర్, కురుమ రాజయ్య, ఆగంరావ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణభగవాన్, టౌన్ అధ్యక్షులు బండి జగన్, ప్రధాన కార్యదర్శి నూలుగొండ శ్రీనివాస్, యూత్ నాయకులు నేరెళ్ల అనిల్‌గౌడ్, అరవింద్, అబూబాకర్, రమేష్, మహేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మిలీనియం ఫౌండేషన్ చేయూత

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

బైక్ ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమైన బాధితుడికి మిలీనియం ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక చేయూతనందించారు. పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన చింతపంటి సాయికి శస్త్ర చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిలీనియం ఫౌండేషన్‌ను సహాయం చేయాలని సంప్రదించగా చలించిన వేములవాడ మిలీనియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు శనివారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మిత్రుల సహకారంతో ఈ సహాయాన్ని అందించామన్నారు. మానవతా దృక్పథంతో సాయం చేసిన వేములవాడ మిలీనియం ఫౌండేషన్‌కు బాధితుని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, విజయ్, వినయ్, కృష్ణ, అశ్విన్, అంజి, అజయ్, కరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వన్ కే రన్‌ను ప్రారంభించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని తంగళపల్లిలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ కే రన్‌ను ఎస్ఐ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రజిని, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే




మాధవరం కృష్ణరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## నవంబర్ 1న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీలను నవంబర్ 1వ తేదీ మంగళవారం నాడు లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు స్వామివారి హుండీ లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

## ప్రతి క్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:సీఐ సతీష్

*రామగిరి, అక్టోబర్29, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని మంథని సీఐ గడిగొప్పుల సతీష్ శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగుండం కమీషనర్ ఆదేశాలతో రామగిరి మండలంలోని పోలీస్‌స్టేషన్ ఎస్సై కటికే



రవిప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మంథని సీఐ గడిగొప్పుల సతీష్ పాల్గొన్ని మండలంలోని రెండు బృందాలుగా విడిపోయి ఒక బృందం నాగేపల్లి క్రాస్ రోడ్డుపై, మరో బృందం సెంటీనరికాలనీలో తఖీలు చేయాగా ట్రాఫిక్ రూల్స్ పాటించడకుండా తిరుగుతున్న వాహనాలు మొత్తం 40 పట్టుకున్నారు. అనంతరం వారికి ట్రాఫిక్ రూల్స్‌పై నెంబర్ ప్లేట్ వేయించాలని, మద్యంసేవించి వాహనం నడుపారాదని, డ్రైవింగ్‌లైసెన్స్, ఇన్స్‌రెన్స్, ఆర్టిపై రూల్స్ ప్రకారం అన్ని కలిగి ఉండాలని సీఐ సతీష్ అవగహన కల్పించారు. అనంతరం నెంబర్ ప్లేట్ లేకుండా పట్టుకున్న వాహనాలకు నెంబర్లు వేయించి, అలాగే పెడింగ్ ఉన్న చాలాన్లు వాహన యజమానులతో కట్టించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మహిళ ఎస్సై దివ్య, రామగిరి పోలీస్‌స్టేషన్ సిబ్బందిలున్నారు.

## మంథనిలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

**బోయినపేట్, గాజులపల్లి నాగులమ్మ దేవాలయాల్లో భక్తుల పూజలు**

*మంథని, అక్టోబర్29, ప్రభాతవార్త*

మంథని పట్టణంలోని నాగుల సంధి వీధిలో గల నాగమయ్య పుట్ట వద్ద



భక్తులు భక్తిశ్రద్ధలతో శనివారం పూజలు నిర్వహించారు. దీపావళి తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చవితి పర్వదినం రోజున వేడుకలు నిర్వహిస్తారు. ఈ రోజున భక్తులు పుట్టలో పాటు పోసి నాగుల దేవతను కొలుస్తారు. అలాగే బ్రహ్మణునికి చవిలితో పాటు పండ్లు దక్షిణ సమర్పి ంచుకుంటారు. నాగదేవతను పూజించడం నాటి నుంచి అనధికారంగా వస్తున్న సంప్రదాయం. ఈ రోజున చవితి పూజలు నిర్వహించిన వారు పులుపు పదార్థం తినకుండా ఉపవాస దీక్షను నిర్వహిస్తారు. అలాగే మంథని మండలం బోయిన్‌పేట్‌లో గల నాగులమ్మ దేవాలయంతో పాటు గ్రామంలో గాజులపల్లిలోని నాగమయ్య పట్టు వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. మంథని మున్సిపాల్‌చైర్ పర్సన్ పుట్ట శైలజా ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా ఆవుఆపాలు అందజేశారు. ఈ సందర్భంగా మంథని తాసీల్దార్ బండి ప్రకాశ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ఐలయ్యకు సన్మానం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్‌ను సుల్తానాబాద్ మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం మండల శాఖ వారి ఆధ్వర్యంలో బహుజన ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ను శాలువాతో సన్మానించి తెలుగు తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు తాడూరి శ్రీమాన్ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి ప్రధాన కాలువలో వ్యక్తి గల్లంతు

### - తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశం

చొప్పదండి (ప్రభాతవార్త): చొప్పదండి పట్టణంలోని శివ కేశవ ఆలయం సమీపంలో ఉన్న ఎస్ఆర్ఎస్‌పి ప్రధాన కాలువలో పట్టణానికి చెందిన ఒక కౌలు రైతు పడి గల్లంతయ్యారు. పట్టణానికి చెందిన పొన్నం రాజేశం ఎస్ఆర్ఎస్‌పి కెనాల్



కాలువ సమీపంలో వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. శనివారం ఎడ్లబండి పై తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పనులు ముగించుకుని అదే ఎడ్లబండిపై ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌పై వస్తుండగా బండికి కట్టిన ఎడ్లు కొత్తవి కావడంతో ఒక్కసారిగా బెదిరి కెనాల్ వైపు పరిగెత్తాయి. ఈ క్రమంలో ఎడ్లబండి, ఎడ్లతో సహా పొన్నం రాజేశం కెనాల్‌లో పడి గల్లంతయ్యారు. సుమారు కిలోమీటర్ దూరంలో ఎడ్లు లభ్యం కాగా, పొన్నం రాజేశం ఆచూకి మాత్రం లభ్యం కాలేదు. సంఘటన స్థలానికి పోలీసులు, ఫైర్ సిబ్బంది వెళ్లి గాలింపు చర్యలను చేపడుతున్నారు. చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్‌శాఖను ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎస్ఆర్ఎస్‌పి నీటిని నిలుపుదల చేయాలని కోరారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కరీంనగర్ ఎడ్యుకేషన్, (ప్రభాతవార్త): అల్ఫోర్స్ ఇ-టెక్నో కొత్తపల్లి స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా: వి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో షీటీం వారి ద్వారా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యాఖ్యాతగా ఏఎస్సై శ్రీమతి విజయమణి విచ్చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో షీటీం చరిత్ర, నినాదాన్ని వివరించారు. ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు మొత్తం 20బృందాలు అన్ని బహిరంగ ప్రదేశాల్లో రాత్రింబవళ్ళు పనిచేస్తున్నాయన్నారు. హెడ్‌కానిస్టేబుల్ పరుశరామ్, కానిస్టేబుల్ శ్రీలేఖ మాట్లాడుతూ విద్యార్థినిలు ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని అయినా తల్లిదండ్రులతో పంచుకోవాలని, మహిళలపై, ఆర్థిక నేరాలపై సైబర్ నేరస్థులు చేస్తున్న అఘాయిత్యాలను ఆమె నొక్కి చెప్పారు. డబుల్ అథెంటికేషన్ ఫీచర్ మహిళ భద్రత చట్టాలు, ఎమర్జెన్సీ కాంటాక్ట్ నెంబర్‌ల గురించిన సలహాలు, సూచనలు చేశారు. ఏదైనా సైబర్ క్రైమ్ సమస్య ఏర్పడితే 1930కి కాల్ చేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మునుగోడు ప్రచార కార్యక్రమంలో మల్యాల బిజెపి శ్రేణులు

మల్యాల, (ప్రభాత వార్త): మునుగోడు ఉప ఎన్నికల ప్రచార పర్వంలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్



రెడ్డికి మద్దతుగా మల్యాల మండలానికి చెందిన బిజెపి నాయకులు పాల్గొంటున్నారు. ఈసందర్భంగా బిజెపి అభ్యర్థి గెలుపు నాపై శనివారం మునుగోడు నియోజకవర్గం పరిధిలోని సంస్థాన్ నారాయణపూర్, చౌటుప్పల్ తదితర ప్రాంతాలలో మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

## మార్కెట్ డైరెక్టర్ ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

చొప్పదండి (ప్రభాతవార్త): మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు



మండల మల్లేశంకు చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అంజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్, నాయకులు మండల అనిల్, కోలపురి హన్మంతు, పెరుమండ్ల మహేందర్, మండలశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళాలు అందజేస్తున్న భక్తులు

### -- స్వామి వారి ఆశీస్సులతో జోరుగా నిర్మాణం పనులు

జమ్మికుంట, (ప్రభాత వార్త): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో పునర్నిర్మిస్తున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి భక్తుల నుండి విరాళాలు భారీగా వస్తున్నాయని ఇదంతా స్వామివారి దయ అని ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. శనివారం శ్రీ మఠం శ్రీ లలిత త్రిపుర సుందరి శ్రీ పీఠం, కాప్రా - భాగ్యనగర్ వారు 100116 రూపాయల విరాళం చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి అందించడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. శ్రీ లక్ష్మి చెన్నకేశ స్వామి పిలిస్తే పలికే దైవం అనిగత శ్రావణ మాసంలో వేద పండితులచే జీర్ణోద్ధన కార్యక్రమం నిర్వహించి అదే మాసంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించి గుడి పనులు ప్రారంభిస్తే ఇప్పటి వరకు ఆ స్వామి వారి ఆశీస్సులతో ఆలయ నిర్మాణం పనులు నిరాటకంగా ఏ ఆటంకం లేకుండా ఆ స్వామి నూతన ఆలయానికి నిధులు తెచ్చుకోవడంలో సఫలీకృతమైనట్లు వారు తెలిపారు. భక్తులు ఆశ్చర్యపడే విధంగా ఆలయ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతుండడం అంత ఆ స్వామి వారి కరుణా కటాక్షాలతోనే సాధ్యమని భక్తుల సహకారంతో పనులు శరవేగంగా సాగుతున్నాయని వారు ఈ సందర్భంగా అన్నారు. మన ప్రాంతంలో శ్రీ లక్ష్మి చిన్నకేశవ స్వామి ఆలయాలు చాలా తక్కువగా ఉండడం, ఆ దేవుని ప్రాముఖ్యత ఇన్ని రోజులు మనకు అర్థం కాకుండా ఉండడం, ఆ దేవాలయం జీర్ణోద్ధరణ, భూమి పూజ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు, కమిటీ సభ్యుల పని సహాయ సహకారాలతో భక్తులు నిధులు సమకూర్చటంలో సఫలీకృతం అయ్యారని అన్నారు. శనివారం శ్రీ పీఠం ప్రతినిధుల బృందం వారి భారీ విరాళాన్ని చెన్న కేశవ స్వామి ఆలయ బాధ్యులైన చిటికెన విద్యాసాగర్, దిడ్డి నరేందర్, సూద నరేష్, ఆలయ కమిటీ సభ్యులు కార్యనిర్వాణ కార్యదర్శి ఆకుల రాజేందర్, అధ్యక్షులు ఆకుల మహేందర్, కోశాధికారి మాగంటి భాస్కర్, ఉపాధ్యక్షులు మూడం తిరుపతి, గుర్రపు శ్రీకాంత్, ధరణి, మధుకర్, ముధం మధు, ఆకుల అశోక్, అఖిల్ తదితరులకు అందించారు. దాతలకు,భక్తులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉండాలని వారు ఈ సందర్భంగా స్వామివారిని కోరినట్లు తెలిపారు.



## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సజ్జద్

జమ్మికుంట, (ప్రభాత వార్త): దేశంలో రానున్న కాలంలో మార్పు కోసం రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర తెలంగాణలో కొనసాగుతుండగా ఈ యాత్ర మక్తల్ నుండి మద్నూర్ వరకు 375 కి.మీ. 13 రోజుల పాటు కొనసాగుతున్న యాత్రలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సజ్జు రాహుల్ గాంధీ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జు మాట్లాడుతూ... భవిష్యత్‌లో ఇటు తెలంగాణ రాష్ట్రంలో, అటు దేశ వ్యాప్తంగా మార్పు తీసుకురావాడానికి ఈ యాత్ర పునాది అని పేర్కొన్నారు. ఈ యాత్రను లక్షలాది మంది స్వచ్ఛందంగా రాహుల్ గాంధీ వెంట నడుస్తున్నారని, జోడో యాత్రకు విశేషమైన స్పందన వస్తుందని పేర్కొన్నారు.



## దళిత బంధు అందరికి ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతి పత్రం

ఓదెల, (ప్రభాత వార్త): ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. రమేష్ కు ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ప్రకటించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ఇస్తున్నారని హుజురాబాద్ లో ఏ విధంగా అయితే ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ప్రకటించినారో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు అలాగే ప్రకటించాలని లేని యెడల పెద్దపల్లి నియోజకవర్గంలోని దళితులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి ఇల్లు ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడుల రాజయ్య, కొల్లూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ గర్భధారణ వల్ల మేలు జాతి పశువులు పొందవచ్చు

**- జిల్లా పశు గణన అభివృద్ధి అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పశువుల్లో కృత్రిమ గర్భదారణ వల్ల మేలు జాతి పశువులను పొందవచ్చని జిల్లా పశు గణాభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బరంపూర్ గ్రామంలో ఆవులు గేదెలలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స తో పాటు లంపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బరంపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం ఎదకు వచ్చిన ఆవులకు గేదెలకు మేలు జాతికి సంబంధించిన ఒంగోలు సాయి వాల్ గిరి ముర్రా జాతికి చెందిన వీర్యంతో కూడిన ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంజక్షన్ వల్ల మేలు జాతి పశువులను పొందడమే కాకుండా పాల దిగుబడిని పెంపొందించ వచ్చన్నారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రామ్ మాట్లాడుతూ లంపి స్కిన్ వ్యాధి నిరోధిక టీకాలు మండలంలోని అన్ని పశువులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బరంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మావిడితో అబ్బాయి, గ్రామ పెద్ద ముడుపు కేదరిశ్వర్‌రెడ్డి, సిబ్బంది సౌమ్య విజయ్ స్వామి, సుదర్శన్, అమిన్ గోపాల మిత్రులు జంగు, రాజు గంగన్న సాయి ఆశన్న పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న అధికారులు

## కుల నిర్దేశిత లక్ష్యాల ఆచరణ అంశాల వ్యూహం పై కార్యాచరణ

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలో శనివారం భవిత మండల సమాఖ్య ఆధ్వర్యంలో 34 గ్రామ సంఘాల యొక్క కుల నిర్దేశిత లక్ష్యాల ఆచరణ అంశాల వ్యూహ పై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈప్రణాళికలో ముఖ్యంగా ఆరోగ్యం, పరిశుభ్రత ఆహారం, పోషణ, జీవనోపాదులు, ఆర్థిక చేకూర్పు, సంస్థాగత నిర్మాణం సామాజిక అంశాలు మౌలిక సదుపాయాలు అంశాలపై 5 సంవత్సరాల ప్రణాళిక రూపొందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ చరణ్, డీపీఎం బిట్ల గంగన్న, ఐబీ డీపీఎం హేమలత, డీపీఎం సుగంధ, ఐబీఏపీఎం కిరణ్, ఏపీఎం సుదర్శన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వనజ, సీబీఓ ఆడిటర్ గంగాధర్, సీసీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని సాయిలింగి ప్రాథమిక పాఠశాలలో తలమడుగు మహారాష్ట్ర బ్యాంక్ స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి 76మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.10వేల విలుగల నోట్‌బుక్, పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖయ అతిథులుగా జిల్లా మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బాబన్న, మాల సంఘం సహాయ అధ్యక్షులు రాళ్లబండి శంకర్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల తరపున కాడే స్వామిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భరత్, స్థానిక సర్పంచ్ రేవతి,పోచ్చన్న, ఎస్ఎంసీ చైర్మన్ రామన్న, నేతుల గంగన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## డైనింగ్ హాల్ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

జైనథ్, ప్రభాతవార్త



కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి లక్ష్మారెడ్డి శనివారం జైనథ్ మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న డైనింగ్ హాల్ పనులను మేడిగూడ కెనాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిగూడ రోడ్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టేతో కలిసి పర్యవేక్షించారు. మేడిగూడ కెనాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన ఊరు.. మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాలమైన డైనింగ్ హాల్ నిర్మిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా పాఠశాలను ఉన్నతకరించడానికి విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం చేయడానికి మన ఊరు మన బడిలో భాగంగా 15లక్షలతో నిర్మిస్తున్న డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. డైనింగ్ హాల్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఆయన సూచించారు. త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పోలవేణి ఆడేల్లుకు సూచించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిగూడ రోడ్ ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పోలవేణి ఆడేల్లు, ఉపాధ్యాయులు, బేతం సంతోష్‌కుమార్, నాందేవ్, పెంటపర్తి ఊశన్న, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కులపై అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మహిత ఎన్‌జీఓ ఆధ్వర్యంలో శనివారం తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలల ప్రధాన హక్కుల గురించి తలమడుగు వాలంటరీ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాలంటీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం నాణ్యమైన ఉచిత విద్య ఆదుకోవడం ఉత్తమమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, తలమడుగు మండల ట్రైనింగ్ కో ఆర్డినేటర్ కిరణ్, మహిత ఎన్జీఓ సభ్యులు నవీన్, దిలీప్, అరుణ్, సాయికుమార్, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**



మాట్లాడుతున్న ఎంపీపీ

## గిమ్మ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని గిమ్మ గ్రామంలో శనివారం జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ గిమ్మ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు.. మనబడి పనులను పరిశీలించారు. పిల్లలకు భోజనం సరిగ్గా పెడుతున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో బాలమృతం పాలు, గుడ్డు, వారంలో ఎన్ని సార్లు ఇస్తున్నారని అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పంచ్, ఎంపీటీసీ భోజన్న పాల్గొన్నారు.



## మునుగోడులో ఇంటింటా బీజేపీ ప్రచారం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా నాంపెల్లి మండలంలోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా ఉపయోగకర పథకాలను గురించి వివరిస్తూ బీజేపీ కమలం గుర్తుకు ఓటేసి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, బీజేపీ నాయకులు రత్నాకర్‌రెడ్డి, బోథ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బోరే రవీందర్ పాల్గొన్నారు.

## పోడు భూములపై సర్వే

నేరడిగొండ, ప్రభాతవార్త



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పోడు భూముల సర్వే నిర్వహించారు. స్థానిక సెక్రటరీ సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పోడు భూముల సర్వేలో భాగంగా దాదాపు 30 ఎకరాల భూమిని సర్వే నిర్వహించనున్నట్లు వివరించారు. దాదాపు 50 ఎకరాల పోడు భూముల సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ సర్వేలో అటవీ అధికారులు ఎఫ్‌బీఓ బీమ్ జి నాయక్, స్థానిక సర్పంచ్ సోలంకి గీత పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ సోలంకి గీత మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోడు భూముల పట్టాలకై ప్రజలు ఎదురు చూస్తున్న క్రమంలో ప్రభుత్వం పోడు భూములప సర్వే నిర్వహించడంపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో డీఆర్‌డిఏ పీడీ విజయలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులు చేయుటకు కూలీలను పెంచాలని, కూలీలకు పని కల్పించాలని గ్రామ సభలో 2023-24 సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ తయారు చేయాలని, జరిగిన పనులకు కూలీ డబ్బులు చెల్లించాలని, అకౌంటన వివరాలను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్, ఏపీడీ ఓసా ప్రసాద్, హెచ్ఆర్ సుధాకర్, గంగ ప్రసాద్, డీర్పి, ఏపీవో ప్రమిల, ఈపీలు, డీఏలు, పంచాయతీ కార్యదర్శులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో టీజేఎస్ నాయకులు

**బాసర, ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మునుగోడు నియోకజవర్గ కేంద్రంలో తెలంగాణ జన సమితి నిర్వమించిన ర్యాలీలో ముథోల్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం సకల జనులను ఏకం చేసిన కోదండరాం సారథ్యంలో తెలంగాణ జన సమితి పార్టీ అభ్యర్థి పల్లే వినయ్‌కుమార్‌గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కృష్ణజలాల్లో మన తెలంగాణకు, మన మునుగోడుకు అన్యాయం జరిగిందని మాట్లాడని కేసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని మునోడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ అధినేత కోదండరామ్, టీజేఎస్ అభ్యర్థి వినయ్‌కుమార్‌గౌడ్, నాయకులు అంబటి శ్రీనివాస్, కుంట్ల ధర్మార్జున్, భైరి రమేష్, దేశపక శ్రీనివాస్, తుల్జ రెడ్డి, రవి, నవీన్‌కుమార్, కృష్ణ, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బాలికపై అత్యాచార యత్నం

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (14) పై అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. గురువారం బాలిక ఇంటి వద్ద ఉండగా అటువైపు నుండి వచ్చిన ఓ యువకుడు బాలికను ఇంటి నుండి బయటకు తీసుకెళ్లాడు. అక్కడికి వచ్చిన మరో యువకులు బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడగా బాలికల తప్పించుకుని పారిపోయింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## ప్రకృతికి అందం చెట్లు

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్‌లోని జూనియర్ సివిల్ జడ్జి శ్రీ జితిన్‌కుమార్ ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలోని అర్బన్ పార్కును కోర్టు సిబ్బందితో కలిసి శనివారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అటవీ అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ టేకుకు సంబంధించిన చెట్లను సంరక్షిస్తున్న అటవీ సిబ్బందినఇ జడ్జి జితిన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి జి.వినాయక్, కె.సుధాకర్, ఎఫ్ఎస్‌వో, ఇతర అటవీ సిబ్బంది ఉన్నారు.

## పశువైద్య శిబిరం

**వాంకిడి, ప్రభాతవార్త**



వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ సమీపంలో పశువైద్య శిబిరాన్ని వాంకిడి జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎస్‌డీ ముద్దా చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుకలు అనేక సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ వ్యవసాయ పనిముట్లు లాంటి అనేక పథకాలు ప్రవేశపెడుతూ రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండే తుకారాం, గ్రామ పంచాయతీ సెక్రటరి విలాస్, మండల పశువైద్య సిబ్బంది సునిల్, వినోద్, లలాజీ, సుమన్, బాలాజీ,మండేకర్ దాము, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ విగ్రహావిష్కరణకు ఎలగడప కుమ్మరుల విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**నిర్మల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలో త్వరలో నిర్వహించే కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణకు కడెం మండలం ఎలగడప గ్రామ కుమ్మరులు 25 వేల రూపాయల విరాళాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అద్యక్షులు కొత్తపల్లి గంగాధర్ మాట్లాడుతూ..కుమ్మరులు ఐక్యతతో ఉంటూ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరుల సంక్షేమం కోసం కుమ్మరబంధు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి బుచ్చన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కానూరి సతీష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సురేష్ కుమార్, జిల్లా కోశాధికారి తొడిశెట్టి శంకర్, సర్పంచ్ అవునూరి గంగన్న, నాయకులు తొడిశెట్టి రవికాంత్, పోతుగంటి నరేష్ కుమార్, ఎదులాపురం గంగరాజం, గుగ్గిళ్ల ఎల్లయ్య, ఎనుగంటి రాజేశ్వర్, గుగ్గిళ్ల శంకర్, కటికెనపల్లి నరేష్, లింగన్న, బాలయ్య, శంకర్, భూమరాజం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ వార్త**



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నిర్మల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో శనివారం రోజు నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం కార్తీకమాసం చవితి రోజున నాగుల చవితి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మహిళలు తెలిపారు. నాగుల చవితి సందర్భంగా గ్రామంలోని నాగదేవత ఆలయం వద్ద మహిళలు ఆవుపాలతో నాగదేవతకు అభిషేకం నిర్వహించారు. నాగదేవతను ఆవుపాలతో అభిషేకించడం వల్ల సర్వ సౌభాగ్యాలు కలుగుతాయని, సంతానం ప్రాప్తిస్తుందని మహిళలు తెలిపారు.



## నిరుద్యోగులకు బీసీ స్టడీ సెంటర్ వరం

**నిర్మల్, ప్రభాతవార్త :**

నిరుద్యోగులకు వరం బీసీ స్టడీ సెంటర్ అని జిల్లా కో ఆర్డినేటర్ కరుణాకర్ అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన స్టడీ సెంటర్‌ను పర్యవేక్షించి నిరుద్యోగులకు తగు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ నిరుద్యోగుల కొరకు బీసీ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, బీసీ నిరుద్యోగులు స్టడీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని, బీసీలకు ఇది ఒక వరం అని అన్నారు. స్టడీ సెంటర్‌లో గ్రూప్ 3,4 అభ్యర్థులకు ఉచిత శిక్షణను ఇచ్చి వారాంతపు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, శనివారం రోజున రీజనింగ్, పాలిటిక్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## భైంసా మార్కెట్‌లో రైతులకు తిప్పలు

**ముథోల్, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టపడి పంటను అమ్ముకోవడానికి భైంసా మార్కెట్‌కు వెళ్తే సోయపంట కొనుగోలులో రోజుల తరబడి వేచిచూడాల్సి వస్తుందని ముథోల్ ఎంపిటిసి దేవోజి భూమేష్ ఆరోపించారు. శనివారం రైతులతో కలిసి మాట్లాడారు. ముథోల్ నియోజకవర్గంలో సోయపంటలను ఎక్కువ విస్తీర్ణంలో అన్నదాతలు పండించారని పత్తి,సోయ, వరి, మొక్కజొన్న పంటలను అమ్ముకోవడానికి వెళ్తే సరైన సౌకర్యం, సరైన సమయానికి తూకం చేయక నష్టపోతున్నట్లు పేర్కొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు

✧ ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ ✧ డాడానగర్ సమీపంలో పోలీసుల కార్డెన్‌సెర్చ్
✧ సరైన ధృవపత్రాలు లేని వాహనాల సీజ్ ✧ సైబర్ నేరాలు, 100 డయల్‌పై ప్రజలకు అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్ ఆదేశాలనుసారం, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ సూచనల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని డాడానగర్ సమీపంలో పట్టణ సీఐ రవీందర్, రూరల్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం వేకువజామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాల్లో ధృవీకరణ లేని బైకులు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు సైబర్ నేరాలు, 100 డయల్‌పై అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా గుడుండా తయారి, గంజాయి విక్రయించడం, పీడీఎస్ బ్యిం అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనదారులు వాహనాల



సంబంధించిన అన్ని ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్, ఇన్సు రెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సు రెన్స్ వర్తించదని, ఇన్సూ రెన్స్ గడువు ముగియక ముందే దానిని రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ, యువతులు, చిన్న పిలలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారిని గౌరవించాలని అన్నారు. మండల కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెలగాలని సూచించారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం చేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించి వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. సోషల్ మీడియా వచ్చే పలు రకాల పుకార్లను నమ్మకూడాదని, వాటిలో నిజనిజాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటోల ఉంటారని అన్నారు. ప్రజల భద్రత కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంఆమని అన్నారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఎస్లై సాగర్, రాజ్యలక్ష్మి, సోనియా, సర్కార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితకు సన్మానం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త




రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. శనివారం మండలంలోని భట్టుపల్లి జడ్పీఎస్ఎస్ భట్టుపల్లి పాఠశాలలో కటకం మధుకర్‌ను ప్రధానోపాధ్యాయులు టి. నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరావు మాట్లాడుతూ కటకం మధుకర్ సేవలు బీద విద్యార్థులకు అనేక రకాలుగా ఉపయోపడుతున్నాయని, ప్రతీరోజు ఆన్‌లైన్ ద్వారా చెప్పే పాఠం ద్వారా విద్యార్థులు సబ్జెక్టు పరంగా మంచి మార్కులు తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను సైతం సన్నద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ గౌరవ అధ్యక్షులు పార్వతి, రాజేశ్వర్, జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, సీనియర్ ఉపాద్యాయులు మంగయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో షీటీమ్స్ పనితీరు మెరుగుపడుతుంది

**- జిల్లా ఎస్పి సురేష్‌కుమార్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీటీంల పనితీరు మెరుగుపడిందని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. మహిళలపై దాడులు, వేధింపులు, ఆడపిల్లల పట్ల ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకే షీటీంలు పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరిలను అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించడం, ఈవిటీజర్ల తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం, మళ్లీ పట్టుబడితే కేసులు నమోదు చేయడం షీటీమ్స్ ముఖ్య బాధ్యత అని అన్నారు. షీటీమ్స్ బృందం ఇలాంటి కేసుల్లో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కన్పిస్తున్నాయని ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 14 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ఎక్కువగా సైబర్ క్రైం, ఫ్రాడ్, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం రెండు టీమ్స్ పనిచేస్తున్నాయని, ప్రారంభం కొత్తలు దాదాపు అధిక సంఖ్యలో ఫిర్యాదులు వచ్చేవని కాని జిల్లాలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో వీటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చిందన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వాట్సాప్ నెం.8333986783, 9346987215 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా నాగులచవితి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

నాగుల చవితిని జిల్లా కేంద్రంలో భక్తులు ఘనంగానిర్వహించారు. శనివారం పట్టణంలోని పలు ఆలయాల్లో మహిళలు, భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టలో పాలు పోశారు. ఈ నేపథ్యంలో కేస్లాపూర్ నాగేంద్రస్వామి ఆలయంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. జిల్లాలోని వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన సంతోష్‌కు రూ. 27 వేలు, రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందని మధూకర్‌కు రూ. 16 వేల చెక్కును అందజేశారు. టీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 13న హైదరాబాద్‌లో మహాధర్నా

**- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. శాంతికుమారి**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

ఇతర సంక్షేమ గురుకుల పాఠశాల మాదిరిగా మహాత్మాజ్యోతిబాపులే, తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల బోధన సమయాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండేలా మార్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటిఎఫ్) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబాపులే బీసి గురుకులంలో ఉదయం 6.45 గంటల నుండే ఉపాద్యాయులు హాజరు కావాలని నిబంధనలు విధించారని, విద్యాహక్కు చట్టం ప్రకారం గురుకులతో సహా అన్ని విద్యాసంస్థల్లో బోధన సమయాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు మాత్రమే కొనసాగించాలని ప్రభుత్వం 2015లో జీవో జారి చేసిందని పేర్కొన్నారు దీనికి విరుద్ధంగా బీసి గురుకులంలో తెల్లవారుజాము నుండే ఉపాధ్యాయులు విధులకు హాజరుకావాలని ఆదేశాలు ఉండడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని నిరసిస్తూ బీసి గురుకుల ఉపాధ్యాయులు మధ్యాహ్న సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారని అన్నారు. సమస్య పరిష్కరించకుంటే నవంబర్ 13న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్, మేమలత, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జైనూర్,ప్రభాతవార్త

మండలంలోని జామ్ని గ్రామానికి చెందిన పెందూర్ నాగోరావు (35) అను గిరిజనుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంభీకులు తెలిపిన వివరాల ప్రకారం... నాగోరావు పంట సాగుకోసం అప్పులు చేశాడు. అధిక వర్షం వల్ల పంట నష్టం వాటిల్లగా చేసిన అప్పు ఎలా తీర్చాలనే బెంగ పడేవాడని, ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకుని ఆతన్మత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సాక్రుబాయి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఆసిఫాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేయడం కోసం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇంచార్జి ఏఏఈ ఫిరోజ్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆసిఫాబాద్ పట్టణంతో పాటు అంకుసాపూర్ నుండి మోవాడ్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. దీనిని వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

## గిరిజన గురుకులంలో దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో హిస్టరి సబ్జెక్టును బోధించడానికి ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ రమ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను అభ్యర్థులు ఎంఏ హిస్టరి, బీఈడి చేసి ఉండాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 7382931500 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## పెద్దవాగుపై తాత్కాలిక వంతెన నిర్మాణానికి కృషి

**- జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని జంబుగ గ్రామ సమీపంలో గల పెద్ద వాగుపై తాత్కాలిక వంతెన నిర్మిచేందుకు కృషిచేస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం పెద్దవాగును జడ్పీ వైస్ చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా దహెగాం, కాగజ్‌నగర్, భీమిని మండలాలకు చెందిన రైతులతో జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ పత్తి ధాన్యం విక్రయాలకు, రైతుల రాకపోకలు దృష్ట్యా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులతో తాత్కాలిక వంతెన నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నామని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని అన్నారు. రైతుల అభిప్రాయాలను స్వీకరించి రైతులకు అనుగుణంగా ఈ తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గజ్జి రామయ్య, మాజీ జడ్పీటిసి సభ్యులు మౌల్‌కర్ లక్ష్మన్, పీఏసీఎస్ డైరెక్టర్ దర్ని రామన్న, మాజీ ఉపసర్పంచ్ బుర్సా రంగయ్య, టీఆర్‌ఎస్‌వి అధ్యక్షులు పుల్ల శ్రీకాంత్, యువనాయకులు బుర్స వెంకటేష్, దహెగాం మండల సర్పంచ్‌లు బండ కృష్ణ, వెళముల జయేందర్, యువ నాయకులు సంతోష్, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాద్‌రాజు, మండల కోఆప్షన్ షభ్యులు ఎస్కే హైదర్, బోర్లకుంట సర్పంచ్ మధుకర్, ఇట్యాల ఎంపిఇసి జయలక్ష్మి, సురేష్, ఇట్యాల సర్పంచ్ మురారి, బోడపెల్లి సర్పంచ్ రాజన్న, ఎంపిటిసి శ్యామ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్**

***ఎలిగేడు,ప్రభాతవార్త :***

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందాలంటే ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణలు అన్నారు. శనివారం జూలపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి లక్షలాది రూపాయలకు కేటాయిస్తుందని అభివృద్ధి చేయడం అధికారులు బాధ్యతగా తీసుకోవాలన్నారు.ధరణి పోర్టల్ అమలు చేసిన గ్రామాల్లో కొన్ని సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలికుంటు ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్ అధికారులు దృష్టికి తీసుకురాగా ధరణి పోర్టల్ అమలుచేసిన అధికారుల ప్రమేయం ఉండదని అయినా ధరణిలో అన్ని రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఆప్షన్స్ ఇచ్చిందన్నారు.విద్యుత్ సిబ్బంది ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్లు ఆస్థానం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్స్ షాపుల్లో యజమానులు ఇష్టమైన రేట్లను ఇష్టానుసారంగా అమ్ముతూన్నరని ధరల పట్టికను ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా సంఘాల వివోలను స్థానికంగా ఉండేవారిని నియమించాలని ఎంపీపీ రమాదేవి ఏటీఎం సుధాకర్‌కు సూచించారు .జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ పల్లె ప్రగతిలో నాటిన మొక్కల్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా సౌరక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దార్ ఎంపీ ఓ కిరణ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి లాల్ మహమ్మద్,ఎంపీటీసీలు మమత శ్రీలత, సర్పంచులు మల్లేశం ఎల్లయ్య, పద్మ రాజయ్య, వ్యవసాయ అధికారి ప్రత్యూష్య ,వైద్యాధికారి సంపత్‌రెడ్డి,విద్యుత్ ఏయి అహోక్,పశువైద్యాధికారి అజారుద్దీన్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మునుగోడులో బిజెపి గెలుపుకై ప్రచారం

***శంకరపట్నం, ప్రభాత వార్త:***

మునుగోడు ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు మునుగోడు



నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకరపట్నం మండలం బిజెపి ఉపాధ్యక్షుడు మాడ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండల కేంద్రంలో 183వ బూత్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు అందిస్తూ ఈవీఎం యంత్రం నమూనాను చూపుతూ కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 5జీ కమ్యునికేషన్‌పై అవగాహన

***తిమ్మాపూర్, ప్రభాతవార్త:***

5జీ కమ్యూనికేషన్ అండ్ రీసెర్చ్‌పై ఫ్లైట్‌లెఫ్టినెంట్ ఏటి,కిశోర్ జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. 2జీ,



3జీ, 4జీ, 5జీ టెక్నాలజీస్ మధ్య ఉన్న తేడాలను వివరించారు. 5జీ ద్వారా అనేక మార్పులు దేశంలో రానున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 5జీ కీలక భూమిక పోషిస్తుందని తెలిపారు. డిజిటల్ అండ్ కనెక్టడ్ ఇండియా ద్వారా స్మార్ట్ అగ్రికల్చర్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, స్మార్ట్ కేర్, టెలిహెల్త్ ఫార్ట్ ఎనర్జీ అండ్ యుటిలిటీస్, స్మార్ట్ సిటీ, ఫాట్స్ ఎడ్వకేషన్ వంటివి సాధ్యమవుతున్నామని వివరించారు. అధునాతన టెక్నాలజీస్‌ను ఉపయోగించుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జ్యోతిష్మతి ఫార్మసీ కళాశాలలో ఫాస్ట్ అప్డేట్ ఆన్ డయా బెటిక్ మేనేజ్మెంట్ అంశంపై డాక్టర్ సమార్‌రెడ్డి ఫార్మ్-డి విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ అందించారు. ఈయన విద్యార్థులతో మమేకమవుతూ మన జీవన విధానం-ఆహారపు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండాలన్నారు. డయాబెటిస్ అనేది అతి ప్రమాదకరమైనదని అయితే మనం తీసుకునే ఆహారం ద్వారా దానిని నియంత్రించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, డా.ఎస్‌డీ.షణ్మగకుమార్ పాల్గొన్నారు.

## క్షయపై అవగాహన

***తిమ్మాపూర్, ప్రభాతవార్త:***

మండలంలోని రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్షయవ్యాదిపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో టీబీ కో-ఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ క్షయవ్యాది బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. క్షయవ్యాది గ్రస్తులతో వ్యవహరించవలసిన విధానాలను అలాగే వారికి ఇవ్వవలసిన ఆహర నియమాలు విఫులంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 100మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గాంద్ర శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యద డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రకాశ్‌రెడ్డి, వినోద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎమ్.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.రామకృష్ణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐకెపి

***శంకరపట్నం, ప్రభాత వార్త:***

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధీలోని మొలంగూర్ గ్రామంలో శనివారం కరీంనగర్ ఆదనపు



కలెక్టర్ జేసి రాంప్రసాద్ లాల్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని, విక్రయించిన ధాన్యాన్ని రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి తహశీల్దార్ గూడూరు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మెట్‌పల్లి పిఏసిఎస్ చైర్మన్ సంజీవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, సొసైటి పాలకవర్గ సభ్యులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిరుదు

***ఓదెల, ప్రభాత వార్త:***

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి ముత్యాల నర్సయ్య, సిటి కేబుల్ విలేకరి సత్యం తల్లి ముత్యాల సుగుణమ్మ



మరణించగా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సుగుణమ్మ పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. సుగుణమ్మ అంతిమ యాత్రలో పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరారు. అంతిమ యాత్రలో టిఆర్ఎస్ నాయకులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల మహేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య, ఎస్‌పి రాజయ్య గౌడ్, బైరి రవి, ఏపిఎం లతా మంగేశ్వరి, పందెన నర్సింగ్, చొప్పరి రాజయ్య, ఈరవేణి రమేష్, పులికొమురయ్య, గోలి చంద్రమౌళి, ప్రభాకర్, నందయ్య, సూరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ముగ్గులపోటీలు

***జనగామ, అక్టోబరు 29, ప్రభాతవార్త:***

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జనగామ పట్టణంలోని స్థానిక జడ్పీస్కూల్‌లో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, విశిష్ట అతిథిగా ఎస్ఐ సాయిదివ్య పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ విద్యార్థినిలకు జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, నరేందర్‌గౌడ్, ఆర్‌పి బొట్ల సుమలత, పట్టణ మహిళ అధ్యక్షురాలు పల్లవి, బొల్ల స్వప్న, మదారపు సుశీల, తిప్పారపు సునీత, మాధవి,రేణుక, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:***

రాబోవు వానకాల వడ్లకొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, కేంద్రాల ప్రారంభం గురించి ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ఇన్‌చార్జిలతో ఆర్డీవో కృష్ణవేణి ముందస్తు సమావేశం ఏర్పాటుచేశారు. డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమావేశంలో ఆర్డీవో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలతో మాట్లాడుతూ కేంద్రాలకు కేటాయించే స్థలం శుభ్రంచేసి ఉంచాలని తెలిపారు. షెడ్ ఏర్పాటు చేయాలని అందులో కరెంటు ఉండేవిధంగా చూడాలన్నారు. మాయిచర్ మిషన్‌తోపాటు పాడి క్లీనర్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొనుగోలుకేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఏపీఎం కవిత, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీరామ్ చిట్స్‌చేయూత

***పాలకుర్తి,అక్టోబరు 29, ప్రభాతవార్త:***

బంగారంపై రుణం తీసుకుని ప్రమాదవశాత్తు మృతిచెందిన బాధిత కుటుంబానికి పాలకుర్తి శ్రీరామ్ చిట్స్ బ్రాంచ్ అండగా నిలిచింది. మండలంలోని ఈరవెన్ను గ్రామానికిచెందిన చిన్నాల రమేష్ మండల కేంద్రంలోని శ్రీరామ్‌చిట్స్ బ్రాంచ్‌లో గత ఆరునెలల కింద 1,11,000 గోల్డ్‌లోన్ తీసుకున్నాడని బ్రాంచ్ మేనేజర్ వి.సురేష్ తెలిపారు. ఈ రుణంపై 271రూపాయలు బీమా చేయడం జరిగిందని, రుణ గ్రహీత చిన్నాల రమేష్ గత నెలలో ప్రమాదవశాత్తు మరణించడంతో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు బీమాను వర్తింపచేశారని చెప్పారు. రుణంపై బీమా ఉండడంతో బ్రాంచ్‌లో తీసుకున్న గోల్డ్‌లోను మొత్తం లక్ష 11వేల రూపాయాలు మాఫీ చేసి మృతుడి భార్యమౌనికకు బంగారు ఆభరణాలు శనివారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది శ్రీకాంత్, హరీష్, రాకేష్, రజిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## శివాలయంలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని స్థానిక శివాలయంలో నాగుల చవితి పండుగను పురస్కరించుకుని భక్తులతో కోలాహలం నెలకొంది. ఇందులో భాగంగా స్థానిక మహిళలు భక్తులు భక్తిశ్రద్ధలతో శివాలయంలోని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆవుపాలు పుట్టలో పోసి నాగపూజ చేసి నువ్వులతో చేసిన ప్రసాదం, అరటిపండ్లు నైవేధ్యంగా పెట్టి పుట్ట దగ్గర పూజ చేసి దీపారాధన చేశారు. అలాగే పుట్టకు కాస్త దూరంలో దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరపువ్వొత్తులు, టపాసులను కాల్చారు. పురోహితులు మాట్లాడుతూ... మన దేశంలో పాములను కూడా పూజించే సంప్రదాయం మన పూర్వికుల నుంచి ఆనవాయితీగా వస్తుందన్నారు. ముఖ్యంగా నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారన్నారు. ఈ పండుగను దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చవితి నాడు చేసుకుంటారన్నారు. దీన్నే నాగుల చవితి అని అంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అన్నారు. ఈ నాగుల చవితి నాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు, వైవాహిక జీవితంలో దోషాలు, గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతులవుతారని భక్తులు ఎంతగానో విశ్వసిస్తారని అన్నారు. ఈ చవితి రోజు భక్తులు పూజ చేసి పాములకు నైవేద్యాలను సమర్పిస్తారు అన్నారని తెలిపారు.



## పాత బైపాస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని పాత బైపాస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి



చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం పాత బైపాస్ రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ శ్రీనివాసరావు, ఆర్అండ్‌బి ఈఈ కిషన్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తదితరులున్నారు.

## రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నది తెలంగాణ ప్రభుత్వం మాత్రమే...!!

**-- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**మల్యాల, ప్రభాత వార్త:**

రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని, సిఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా రైతులను రాజును చేసేందుకు రైతు బంధు, రైతు భీమా, 24 గంటల విద్యుత్ అందించి రైతాంగానికి అండగా నిలుస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం మల్యాల మండలం ముత్యంపేట, రామన్నపేట, నూకపల్లి, పోతారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు వాన కాలంలో పండించిన వరి ధాన్యం కొనుగోలుకు ఏ గ్రేడ్‌కు రూ. 2060, బి గ్రేడ్‌కు రూ. 2040 మద్ధతు ధర అందిస్తుందన్నారు. కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ కొరండ్ల నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట, రామన్నపేట, పోతారం సర్పంచులు బద్ధం తిరుపతి రెడ్డి, గడ్డం జలజ, మల్లారెడ్డి, రాసమల్ల హరీష్, సింగిల్ విండో చైర్మన్లు సాగర రావు, మధుసూదన్ రావు, కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామానుజ చారీ, అడాప్షన్ అధికారి అశోక్ కుమార్, నాయకులు జెజ్జంకి చిన్న దుర్గయ్య, గుర్రం మల్లేశం, జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్, మారంపల్లి నారాయణ, కొండబత్తిని త్రినాత్, వలి మహ్మద్‌లు పాల్గొన్నారు.



## జగదేవుపేట వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 395 లక్షలు మంజూరి

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేట నుండి ఎండపల్లి వెళ్లే రహదారి మధ్యనున్న లోలెవల్ వంతెన స్థానంలో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో 395 లక్షల నిధులు మంజూరయ్యాయి.దీనికి సంబంధించి సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హైలెవల్ బ్రిడ్జి మంజూరి కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఎంపిపి కూనమల్ల లక్ష్మి,జగదేవుపేట సర్పంచ్ లింగమ్మ,రాజేశ్వర్‌రెడ్డి,ఎండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన

**జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తడిచెత్త,పొడిచెత్త వేరు చెయ్యడం తడిచెత్తతో ఎరువును తయారుచేసి హరితహారం మొక్కలకు వినియోగించడం డిఆర్‌సిసి,ఎఫ్ఎస్‌టిపి నిర్వహణ తదితర అంశాలపై మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కి డంప్ యార్డ్‌కి తీసుకెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడిపొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని పట్టణ ప్రజలకి పిలుపునిచ్చారు.పట్టణ పరిశుభ్రత అందరి భాద్యత అని ప్రతి ఒక్కరు పురపాలక సంఘం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.పట్టణ ప్రగతి నిధులతో పారిశుధ్య కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి వాహనాలు కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు పట్టణాన్ని పారిశుధ్య పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నా మన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్,శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో తడిచెత్తతో ఎరువు తయారుచేసి విక్రయిస్తామని తద్వారా మున్సిపల్‌కి ఆదాయం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కమిషనర్ జి.గంగాధర్,మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్,శానిటరీ ఇన్స్పెక్టర్ యెల్లం,ఎఈ శరణ్‌తేజ,ఈఈ శ్రీకాంత్,చెందు,పారిశుధ్య జవాన్‌లు,మెప్మా టిఎంసి రజిత,డిఎంసి సునీత,సిఓలు,రిసోర్స్ పర్సన్స్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో "ప్రజల ఆత్మీయ సమ్మేళన సమావేశం"

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నల్గొండ జిల్లా చండూర్ మండలం బోడంగిపర్తి,తాస్కానిగూడెం,శిర్దేపల్లి గ్రామాల ప్రజలతో ఆత్మీయ సమ్మేళానికి ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.వీరి వెంట గొల్లపల్లి నాయకులు ప్యాక్స్ చైర్మన్‌ల ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.సుంకిసాని రాజసుమన్‌రావు,ఎఎంసి వైస్ చైర్మన్ ప్రెసిడెంట్ బోయపోతు గంగాధర్,టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు

**-- పాపక్కపల్లి వాసికి దిమ్మకాలు అమరికా**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకుని చేయూతనందిస్తుంది. జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామంలో పోతుగంటి ఓదెలు (70) ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్‌లో తన కుడికాలు కోల్పోయి ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి సూచన మేరకు శనివారం భగవాన్ మహవీర్ ట్రస్ట్ సౌజన్యంతో తనకు జైపూర్ కాలును అందించడం జరిగింది. వారు నరహరి ఐఏఎస్‌కి ధన్యవాదములు తెలిపారు.

